వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 141 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-






## జార్ఖండ్ లో హోరెత్తిన ప్రచారం

- ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే
- పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జేడితో జెఎంఎం పొత్తు
- ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

రాంచీ,
ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం

-మిగతా 3లో



## ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

- ప్రజాపాలనలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- రాహుల్ సమాధానం చెప్పాలన్న కెటిఆర్
- ట్విట్టర్ వేదికగా ప్రశ్నల సంధింపు

హైదరాబాద్,
అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. వంద రోజుల్లో ప్రతి గ్యారెంటీ నెరవేరుతందని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్

-మిగతా 3లో



## మూడేళ్ల చిన్నారిని రేప్ చేస్తే.. కులం గురించి మాటలా

- ఇంతవరకు నిందితులను ఎందుకు పట్టుకోలేదు
- క్రిమినల్స్‌ను వెనకేసుకొచ్చేలా ఐపిఎస్‌ల తీరు
- ధైర్యం లేని వారు పోలీసులుగా ఉండతగదు
- పోలీసులు కఠినంగా లేకుంటే క్రిమినల్స్ రెచ్చిపోరా
- నేను హోంమంత్రినైతే పరిస్థితి మరోలా ఉంటుంది
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సంచనల వ్యాఖ్యలు

కాకినాడ
రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏమాత్రం బాగోలేదని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. లైంగికదాడికి తెగబడే వారికి కఠిన చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై సీఎం చంద్రబాబు, నేను ప్రత్యేక దృష్టిసారించాం. అయినప్పటికీ కొందరు పోలీసులు

-మిగతా 3లో




## 8న యాదాద్రిలో సీఎం రేవంత్ పూజలు

- అదేరోజు మూసీ పరివాహకంలో పాదయాత్ర

హైదరాబాద్,
ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం

-మిగతా 3లో

## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు



- ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ
- గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు
- న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీలోనూ బ్యాలెట్

న్యూయార్క్,
ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను

-మిగతా 3లో






## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

- లోతైన లోయలోపడ్డ బస్సు
- 36 మంది ప్రయాణికులు మృతి

నైనిటాల్,
ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంరతికి గురిచేసింది. ఓవర్‌లోడ్‌తో కూడిన బస్సు లోతైన లోయలో పడడంతో 36 మంది ప్రయాణికులు

-మిగతా 3లో

## ఒక్కో జిల్లాకు ఒక్కో ఐఏఎస్



- ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం
- కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలంటూ ఆదేశాలు

హైదరాబాద్
రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలం టూ ఉన్నతాధి కారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై సోమవారం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. కొనుగోళ్ల కు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక్కో ఐఏఎస్‌ను ప్రత్యేకాధికారిగా నియమించా రు. ఈ మేరకు ముఖ్య మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

-మిగతా 3లో



## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

- అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

ఖమ్మం,
ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే

-మిగతా 3లో



## మహారాష్ట్రలో మొదలైన ఎన్నికల వేడి

- గెలుపే లక్ష్యం ప్రచారాలు

మహారాష్ట్ర
మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. పలు పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ విషయమై మరాఠా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్

-మిగతా 3లో

# భారత్ స్థయిర్యాన్ని దెబ్బతీయలేరు

## కెనడాలో ఆలయంపై దాడిని ఖండించిన మోడీ



న్యూఢిల్లీ
నడాలోని హిందూ ఆలయం లక్ష్యంగా జరిగిన దాడి ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ విధ్వంసక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కెనడాలో భారత దౌత్యవేత్తలను బెదిరింపులకు గురిచేసే పిరికిపంద యత్నాలు మరింత భయంకరమైనవిగా పేర్కొన్నారు. ఇలాంటి హింసాత్మక చర్యలు భారత్ స్థైర్యాన్ని ఏమాత్రం బలహీనపరచలేవన్నారు. కెనడా ప్రభుత్వం చట్టపరంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు అక్కడి బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడటం తీవ్ర ఆందోళన కలిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయుల భద్రతపై కేంద్ర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది.

# 11 నుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

## -పూర్తిస్థాయి బడ్జెట్‌కు ప్రభుత్వం కసరత్తు




అమరావతి,
ఏపీ అసెంబ్లీ, మండలి సమావేశాలను ఈ నెల 11 నుంచి నిర్వహించనున్నారు. ఈ మేరకు సమావేశాల తేదీ ఖరారైంది. ఈ నెల 11న ఉదయం 10 గంటలకు సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇప్పటివరకూ ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలన్న దానిపై బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు..

# బంగ్లాదేశ్ హిందువుల ఉగ్ర నిరసన

## -దేశ వ్యాప్తంగా జరగుతున్న దాడులపై ఆందోళన
## -ఛాటోగ్రామ్ నగరంలో పెద్ద ఎత్తున నిరసన



ఢాకా,
బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులు ప్రస్తుతం దాడుల బెడదను ఎదుర్కొంటోన్న క్రమంలో నిరసనలు వెల్లువెత్తాయి. ఇటీవల దేశ వ్యాప్తంగా హిందూ సముదాయం పై జరగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలు ప్రజలను ఆందోళనకు గురిచేశాయి. ఈ పరిస్థితుల్లో,
తమకు భద్రత కల్పించాలని కోరుతూ బంగ్లాదేశ్‌లోని ఛాటోగ్రామ్ నగరంలో పెద్ద ఎత్తున ఉగ్ర నిరసన వ్యక్తం చేశారు. హిందూ సముదాయానికి చెందిన 30,000 మంది ఒకేసారి రో÷-డడెక్కారు. దీంతో వరల్డ్ వైడ్ గా ఈ న్యూస్ హాట్ టాపిక్ గా మారింది. తమపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ నినాదాలు చేశారు. హింసను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, మధ్యంతర ప్రభుత్వం తమకు రక్షణ ల్పించాల్సిందిగా ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ర్యాలీ సమయంలో భద్రతా విభాగాలు అప్రమత్తమయ్యాయి. ప్రజా శాంతిని కాపాడేందుకు పోలీసులు, సైనికులు ఛాటోగ్రామ్‌లో పటిష్టంగా భద్రత ఏర్పాట్లు చేశారు. రాజకీయ ఒత్తిళ్లు, హింసాత్మక దాడులు, విద్యార్థుల ఆందోళనలు తీవ్రతరం కావడంతో మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి తాత్కాలికంగా భారత్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆమె రాజీనామా అనంతరం, బంగ్లాదేశ్‌లో తాత్కాలికంగా ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం దేశంలో శాంతిని నెలకొల్పి, ప్రజాస్వామ్య స్థిరత్వం కోసం చర్యలు చేపడుతుందని అక్కడి సుప్రీం కోర్టు పేర్కొంది. యూనస్ నేతృత్వంలో ప్రజా వ్యతిరేకత తగ్గినప్పటికీ, మైనారిటీ హిందూ సముదాయంపై జరుగుతున్న దాడులు ఆగడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇక హిందూ సంఘాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాయి. గత ఆగస్టు నుంచి ఈ దాడులు మరింత తీవ్రతరం కావడంతో వేలాది మంది హిందువులు దోపిడీ, దాడులు, ఆస్తి నష్టం వంటి ఘటనలను ఎదుర్కొంటున్నారు.

# బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

## -ఢిల్లీ సర్కారుకు సుప్రీం ప్రశ్న

న్యూఢిల్లీ:
దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడం పట్ల ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. దీనికి సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, కండ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్‌ని



దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమల్లోకి తీసుకొచ్చారు.

చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యం పట్ల ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ ఇటీవల వ్యాఖ్యానించారు.

# సమాజానికి సేవ చేస్తే హీరోలవుతాం

## - చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమే
## - విద్యార్థులకు సీఎం రేవంత్ దిశా నిర్దేశం

హైదరాబాద్
సమాజానికి సేవ చేస్తే ప్రజల దృష్టిలో హీరోలవుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమేనని ఆయన దిశా నిర్దేశం చేశారు. అందువల్ల పాఠశాలల్లో విద్యతోపాటు పిల్లలకు సామాజిక అవగాహన కల్పించేందుకు వీలుగా బృంద చర్చలు (గ్రూప్ డిస్కషన్స్) నిర్వహించాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిన నేపథ్యంలో పలు సంక్షేమ హాస్టళ్లకు చెందిన విద్యార్థులు సోమవారం ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నేతృత్వంలో వారు సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల తన నివాసంలో సీఎం వారితో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం మాట్లాడుతూ%ఔ%చదువుకున్న వారు



ప్రయోజకులవుతారని తెలిపారు. అలా ఉన్నత చదువులు చదివి, తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు సీఎం పిలుపునిచ్చారు. గత పదేండ్లలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైన నేపథ్యంలో, తమ ప్రభుత్వం ఆ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయించామని గుర్తు చేశారు.

స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయటం ద్వారా యువతకు నైపుణ్య శిక్షణనిస్తామని వివరించారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీలు)గా మారుస్తున్నామని తెలిపారు. త్వరలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో స్కూళ్లు, కాలేజీల్లో డ్రాపవుట్స్‌ను తగ్గించేందుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బడి బయట ఉన్న పిల్లలను స్కూళ్లలో చేర్పించేందుకు చొరవ చూపించాలని యువతను కోరారు. ఇది వారిపై ఉన్న అతి పెద్ద బాధ్యతని నొక్కి చెప్పారు. గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాల బారిన పడొద్దని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న క్రమంలో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలంటూ నిరుద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేతప్ప రాజకీయ పార్టీల రెచ్చగొట్టుడు ప్రకటనలు చూసి మోసపోవద్దని హితవు పలికారు. తమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలంటూ ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రిని కోరగా%ఔ% స్థల సేకరణ అనంతరం సొంత భవనాలను నిర్మిస్తామంటూ ఆయన హామీనిచ్చారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధం

## -సాయంత్ర వేళ టీచర్లకు బాధ్యతలు
## -స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం

హైదరాబాద్,
తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధమయ్యింది. రోజూ ట్వీట్ల మీద ట్వీట్లు వదులుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గతంలో చేపట్టిన సర్వేకు సంధించి ట్వీట్లు వదలడంలేదు. ప్రభుత్వం కూడా అది ఏమయ్యిందో చెప్పడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ అనుకున్న విధంగా బిసి గణనతో పాటు కుటుంబ సర్వే గణన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా మొదలుకానుంది. అయితే ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేపడాతరని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరించడం పై జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను



సమర్థవంతంగా నిర్వహించాలని భావిస్తోంది. దేశానికి ఆదర్శంగా తమసర్వే ఉంటుందని ప్రకటించారు. ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారు లతో భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. సమగ్ర ఇంటింటి సర్వే పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరుస రివ్యూలు చేసారు. కులగణన కోసం స్కూల్ టైమింగ్ ముగిసిన తరువాత ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. పాఠశాల సమయం ముగిసిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకు 5 నుంచి 7 ఇళ్లలో వివరాలను సేకరించేలా ప్లాన్ చేయాలని సూచించారు. వారి విధులకు భంగం వాటిల్లకుండా, పిల్లలపై ప్రభావం పడకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. సమగ్ర సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు తగిన వేతనం ఇస్తామన్నారు. వారు ప్రజల ఇంటికి వెళ్లి అడగాల్సిన 50 ప్రశ్నలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా సూపర్ వైజర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించి తగిన సూచనలు చేయాలన్నారు. ఇవన్నీ ప్రాతిపదికన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే మొదలవుతుంది. గతంలో కేసీఆర్ హయాంలో తెలంగాణలో సమగ్ర కుటుంబసర్వే నిర్వహించారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ, కామారెడ్డిలో ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారం ఇంటింటి సర్వే చేపడుతోందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఒక్కో ఇంటికి వెళ్లి దాదాపు 50 ప్రశ్నలు అడిగి పూర్తి వివరాలు సేకరిస్తారు. దీన్ని సమగ్ర, సామాజిక, ఆర్థిక సర్వేగా పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో రెండు నుంచి మూడు వారాల్లో సర్వే పూర్తి చేస్తారు. ఆ వివరాలు వారం నుంచి పది రోజుల్లో కంప్యూటరీకరణ చేయనున్నారు.

# బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మకండి..మీ బిల్లులను క్లియర్ చేస్తాం..

## - మాజీ సర్పంచులను రెచ్చగొడుతున్నది బీఆర్ఎస్సే
## - బిల్లులివ్వకుండా బలవంతంగా పనిచేపించింది కేసీఆర్ సర్కారే
## -వారి చావులకు ఆ పార్టీనే కారణమనేది ముమ్మాటికీ నిజం : మంత్రి సీతక్క

హైదరాబాద్
'మాజీ సర్పంచుల్లారా..మిమ్మల్ని రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మకండి. వారి కుట్రలో బలికావొద్దు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులతో బలవంతంగా పనులు చేయించలేదు. నిధులు ఆపలేదు. మీ బిల్లులను మేం కచ్చితంగా క్లియర్ చేస్తాం. ఓపిక పట్టండి' అని మాజీ సర్పంచులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్



దనసరి అనసూయ (సీతక్క) కోరారు. గత బీఆర్ఎస్ హయాంలో సర్పంచుల ఆత్మహత్యలు, పెండింగ్ బిల్లుల వార్తా కథనాలను మీడియాకు సోమవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులకు బిల్లులివ్వకుండా బలవంతంగా పని చేయించింది. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టి వారి ఆత్మహత్యలకు కారణమైంది. అలాంటి బీఆర్ఎస్ ఇప్పుడు సర్పంచ్లకు బిల్లులు చెల్లించాలని ఆందోళన చేయడం చంపినోడే తద్దినం పెట్టినట్టుగా ఉంది' అని విమర్శించారు. ఆర్థిక శాఖ మంత్రిగా హరీశ్ రావు ఉన్నప్పుడే బిల్లులు పెండింగ్లో పెట్టారని మాజీ సర్పంచులకు తెలుసునని చెప్పారు. ఆర్థిక శాఖను, అధికారాన్ని చేతిలో పెట్టుకొని సర్పంచుల ఆత్మహత్యలకు కారణమైందే హరీశ్‌రావే అని విమర్శించారు. ఇప్పుడు డ్రామాలు చేస్తూ ప్రేమ ఒలకపోస్తున్నట్టు నటించడాన్ని మానుకోవాలని హితవు పలికారు.

# జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం

(మొదటి తరువాయి)

కొనసాగుతోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ చాయిబసలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝార్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అనాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఝార్ఖండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పుడు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఝార్ఖండ్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటుదారులను అడ్డుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝార్ఖండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం-కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. ఝార్ఖండ్‌లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచు కుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళు ,, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార్ఖండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

# మూడేళ్ల చిన్నారిని రేప్ చేస్తే.. కులం గురించి మాటలా

(మొదటి తరువాయి)

అలసత్వం వీడటం లేదు. నిజాయితీగా పనిచేయాలని చెబితే మీనమేషాలు లెక్కిస్తున్నారు. మూడేళ్ల చిన్నారిని రేప్ చేసి చంపేస్తే కులం గురించి మాట్లాడుతున్నారు. కొందరు ఐపీఎస్ అధికారులు క్రిమినల్స్‌ను వెనకేసుకుని వచ్చేలా వ్యవహరిస్తున్నారు. నేను హోం శాఖను తీసుకుంటే పరిస్థితి మరోలా ఉంటుంది. ధైర్యం లేనివారు పోలీసులుగా ఉండటం ఎందుకు అని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల జరుగుతున్న ఘటనలకు హోం మంత్రి అనిత బాధ్యత వహించాలని కోరారు. సంబంధిత మంత్రులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. చలనం లేకుండా ఉంటే క్రిమినల్స్ రెచ్చిపోతారని చెప్పుకొచ్చారు. పరిస్థితి ఇలానే ఉంటే తానే హోంమంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి వస్తోందని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులో అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...అత్యాచార నిందితుల్ని పోలీసుల వేగంగా అరెస్టు చేయక పోవడంపై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిఠాపురం పర్యటనలో ఉన్న ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉంబోవన్నారు. అత్యాచార నిందితుల్ని అరెస్టు చేయడానికి కులం ఎందుకు అడ్డం వస్తోందని ఆయన ప్రశ్నించారు. అత్యాచార ఘటనలకు హోంమంత్రి బాధ్యత తీసుకోవాలన్నారు. అదే తాను హోంమంత్రిగా బాధ్యతలు తీసుకుంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు. జిల్లా అధికారులు, ఎస్పీలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారు. తాము ఎవరినీ వెనకేసుకు రావడం లేదని మీరు కూడా వెనుకేసుకురావొద్దని స్పష్టం చేశారు. మాది ప్రతీకార ప్రభుత్వం కాదని .. అలాగని చేతకాని ప్రభుత్వం కాదన్నారు. అక్కడ ఫార్మా పరిశ్రమతో వ్యర్థాలు, పిల్లలపై లైంగికదాడుల గురించి ప్రస్తావించారు. ఫార్మా పరిశ్రమ వ్యర్థాలతో మత్స్య సంపదకు జరుగుతున్న నష్టంపై పరిశీలిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. పిల్లలపై లైంగికదాడులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ లాగా వ్యవహరిస్తే పరిస్థితి అదుపులోకి వస్తుంది. డీజీపీ ఇంటిలెజెన్స్ అధికారులు బయటకు వస్తే ప్రజలు మమ్మల్ని తిడుతున్నారు. క్రిమినల్స్‌ను అరెస్టు చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదు. నాకు డిప్యూటీ సీఎం పదవి, ఎమ్మెల్యే పదవి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. వసతి గృహాల్లో ఉండే అమ్మాయిలను కొందరు అధికారులు ఇబ్బంది పెడుతున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది. ఎంతమంది కూటమి ఎమ్మెల్యేలు అక్కడికి వెళ్లారు. ఇసుకలో ఎంత వస్తుందని కొందరు ఎమ్మెల్యేలు అడుగుతున్నారు తప్ప ఇలాంటి వాటిపై దృష్టిసారించడం లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. 'ఇసుక బ్లాక్ మార్కెట్ జరుగుతుంటే ఎదురు తిరగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అందరికీ తినడం అలవాటైపోయింది. దాన్ని మార్చడానికి సీఎం చంద్రబాబు, నేను ప్రయత్నిస్తున్నాం. మీ సొంత అవసరాలకు ఇసుక కావాలంటే బండి లేదా ట్రాక్టర్ తీసుకువచ్చి ఉచితంగా తీసుకువెళ్లండి. పిఠాపురం ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తాం. అందుకోసం 39.76 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఉన్నాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. శాంతిభద్రతలు చాలా కీలకమైనవని పవన్ కల్యాణ్ అన్నారు. సమాజంలో చిచ్చు పెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భావ ప్రకటనా స్వేచ్ఛ అంటున్నారని విమర్శలు గుప్పించారు. పదే పదే మాతో చెప్పించుకోవద్దని పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు జరుగుతున్న తప్పిదాలన్ని గత ప్రభుత్వ వాసరత్వాలేనన్నారు. పవన్ కల్యాణ్ ఇదే సమావేశంలో ఇసుకతో పాటు ఇతర విషయాల్లో జరుగుతున్న అంశాలు, వస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా ఇప్పుడు జరిగితే సహించే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు.

# ఒక్కో జిల్లాకు ఒక్కో ఐఏఎస్

(మొదటి తరువాయి)

ఆయా ప్రత్యేకాధికారు లు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సైతం సమర్ధవంతం గా అమలు చేయించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియ పూర్త య్యేంతవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని వారికి సూచించారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే అక్కడికక్కడే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేకాధికారులుగా ఆదిలా బాద్‌కు కృష్ణ ఆదిత్య ,ఉమ్మడి కరీంనగర్‌కు ఆర్‌వీ కర్ణన్ , నిజామా బాద్‌కు డాక్టర్ ఏ.శరత్ ,మెదక్‌కు దాసరి హరిచందన, వరంగల్‌కు టి.వినయ కృష్ణారెడ్డి , ఖమ్మంకు కె.సురేంద్ర మోహన్ , నల్లగొండకు అనితా రామచంద్రన్ , మహబూబ్‌నగర్‌కు రవి , రంగారెడ్డికి డి.దివ్యలను నియమించారు.

# యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

(మొదటి తరువాయి)

కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల పక్రియ మొదలవుతుందని చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు.

# నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

(మొదటి తరువాయి)

మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటములు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు. ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమోక్రట్లు ఉన్నారు. డెమోక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గు ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గ మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్‌నకు ఎలక్టోరల్ కాలేజ్‌లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గ చూపుతున్నారన్నారు. ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్‌స్టలెంట్‌వి ట్రంప్‌నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ సె÷-జలెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్‌ను విడుదల చేశారు. దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్‌కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్‌నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్‌స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

(మొదటి తరువాయి)

అయ్యిందని హెచ్చరించారు. ఇప్పటి వరకు 330 రోజులు ముగిశాయని, ఏడాది నిండడానికి ఇంకా 35 రోజులే మిగిలిందన్నారు. కాంగ్రెస్ హామీలపై ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలాయని, చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలయ్యాయని మండిపడ్డారు. ఏడాది కాలమంతా అటెన్షన్ డైవర్షన్‌తో మూసీ సర్కార్ పబ్బం గడిపిందని విమర్శించారు. ఈ ప్రజా పాలనలో ధర్నాలు, రాస్తారోకోలు తప్ప చెప్పుకోవడానికి ఏమున్నదని ప్రశ్నించారు. వంద రోజుల్లో నెరవేరుతుంది ప్రతి గారంటీ' అని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. మూడు వందల ముప్పై రోజులు ముగిసింది, ఏడాది నిండడానికి 35 రోజులే మిగిలింది! ఏడాదికి 35 రోజులు మాత్రమే మిగిలింది-2 లక్షల జాబ్ లు ఎక్కడ అంటున్నారు నిరుద్యోగులు. ఎకరాకు రూ.15000 రైతు భరోసా ఏమైంది అంటున్నారు రైతన్నలు. పెంచిన రూ.4,000 పెన్షన్ ఎక్కడంటున్నారు అవ్వ తాతలు, నెల నెల ఇస్తామన్న రూ.2500 ఎక్కడబోయాయి అంటున్నారు అడబిడ్డలు. చి ఇస్తామన్న రూ.6,000 పెన్షన్ ఎక్కడని నిలదీస్తున్నారు దివ్యంగా అన్నలు,అక్కలు. ఉద్యోగులు మా పీఆర్సీ ఎక్కడ, మా డీఏలు ఎక్కడని సమ్మెలకు సై అంటున్నారు. కౌలు రైతులు రూ.15000 ఎక్కడ, రైతు కూలీలు రూ.12000 ఎక్కడ అంటున్నారు. తులం బంగారం ఎక్కడా అంటున్నారు మా బంగారు తల్లులు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పన్నీరయ్యే ? చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలాయే. ఏముంది ఈ ప్రజా పాలనలో గర్వకారణం ధర్నాలు,రాస్తారోకోలు తప్ప?జవాబు చెప్తావా ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ?' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# 8న యాదాద్రిలో సీఎం రేవంత్ పూజలు

(మొదటి తరువాయి)

శంకుస్థాపన చేయనున్నారు. మూసీ కోసం పాదయాత్రచేస్తానన్న సిఎం రేవంత్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు, ప్రజలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోనున్నారు. సీఎం పర్యటన క్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఆయనతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చర్చించారు.

# ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

(మొదటి తరువాయి)

మరణించారు.మరో 19 మంది గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సహా పలువురు నేతలు సంతాపం తెలిపారు. మరోవైపు.. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఢిల్లీలో తన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని సంఘటనా స్థలానికి బయలుదేరారు. బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు మెజిస్ట్రేట్ విచారణకు కూడా ఆదేశించారు. ఈ ప్రమాద ఘటనపై పౌరీ, రాంనగర్‌లోని ఏఆర్‌టీఓలను వెంటనే సస్పెండ్ చేశారు. గర్వాల్ ప్రాంతంలోని నౌరీ నుంచి కుమావోన్‌లోని రామ్‌నగర్‌కు బస్సు వెళుతున్నట్లు సమాచారం. ర్వాల్ మోటార్ ఓనర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బస్సు ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. రామ్‌నగర్‌కు కేవలం 35 కిలోమీటర్ల దగ్గర్లో అల్మోరాలోని మార్చులా ప్రాంతంలో 650 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటన ఎందుకు, ఎలా జరిగింది అనేది విచారణలో తేలాల్సి ఉంది. ప్రాథమిక కారణం ఓవర్‌లోడింగ్ అని అంటున్నారు. బస్సులో 43 మంది ప్రయాణీకులకు సీట్లు ఉండగా.. అందులో 55 మంది ఉన్నారు. ఇరుకైన మలుపు దగ్గర డ్రైవర్ బస్సును అదుపు చేయలేక కాలువలో పడిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఘటనాస్థలంలోని దృశ్యాలు చూస్తే ప్రమాద తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ అలోక్ కుమార్ పాండే తెలిపారు. ఘటనా స్థలంలో కొంతమంది చనిపోగా.. మరికొంత మందిని ఆసుపత్రికి రలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

# మహారాష్ట్రల మొదలైన ఎన్నికల వేడి

(మొదటి తరువాయి)


ప్రకటించిన విషయం తెలిసిందే. తన పార్టీ తరపున ఏడుగురు అభ్యర్థులను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా మరో ఆరు నియోజకవర్గాల్లో అధికార పార్టీ కూటమి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మరో 2 నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే యూటర్న్ తీసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలిగారు. 'ఒకే కులం బలంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం అసాధ్యం. మనం రాజకీయాల్లోకి కొత్త. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోతే ఆ కులానికి అవమానం. అందుకే మరాఠా అభ్యర్థులందరినీ అభ్యర్థిస్తున్నాను.. తమ నామినేషన్లను ఉపసంహరించుకోండి' అని అన్నారు. మరాఠాలకు న్యాయం చేయని వారిపై మాత్రమే పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా, విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతంగా సాగిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనలకు సామాజిక కార్యకర్త అయిన మనోజ్ జరాంగే నేతృత్వం వహించారు. గతేడాది నుంచి ఏకంగా ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగారు. అప్పటి నుంచి ఆయన పేరు నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఈ దీక్షతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనతో చర్చలు కూడా జరిపింది. జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'మహాయతి' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కట్టాయి. ఈ క్రమంలో ఆయన అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించనుండగా.. 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

## సంపాదకీయం

# నేతిబీర చందంగా... టిటిడి పాలకమండలి !

క్విడ్‌ప్రోకో...ఈ పదం వైఎస్ హయాంలో జగన్ గురించి బాగా ప్రాచర్యం పొందింది. నీకు మేలు చేసినందుకు...నాకు ఆర్థికంగా మేలు చేయడం అన్న పరిభాషలో వాడారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని వైఎస్ జగన్ కంపెనీలకు మేళ్లు చేస్తే...అందుకు ప్రతిఫలంగా ఆదాయం పొందారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. జగన్ పాలనా కాలంలో కూడా ఇదే వ్యాప్తి చెందింది. చివరకు ఓట్లను రాబట్టు కోవడం కోసం బటన్ నొక్కి..డబ్బుల పందేరం చేశారు. అయితే ప్రజలు ఈ తాయిలాలకు లొంగలేదు. ఇక్కడ క్విడ్‌ప్రోకో పనిచేయలేదు. దీంతో మరోమారు జగన్‌కు అధికారం దక్కలేదు. స్థూలంగా ఇదీ జగన్ క్విడ్‌ప్రోకో.. వ్యవహారం. ఇప్పుడు అచ్చం అలాంటి వ్యవహారమే టిటిడి విషయంలో జరిగింది. చంద్రబాబు కూడా క్విడ్‌ప్రోకోను ఆశ్రయించారు. విపక్షంలో ఉన్న సమయంలో వార్తల పరంగా తనకు అండగా ఉన్న ఓ ఛానల్ ప్రతినిధిని ఏకంగా టిటిడి ఛైర్మన్‌ను చేసేసారు. అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపించినా..దీనివెనక క్విడ్‌ప్రోకో దాగి వుందని మెల్లగా జనాలకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. కొండంత రాగం తీసి..ఇప్పుడు చంద్రబాబు తన సహజ రాజకీయన్యాయం పాటించారు. ఒకటి సొంత కులానికి చెందిన కమ్మవారిని నియమించుకున్నారు. జగన్ హయాంలో సొంతకులానికి చెందిన క్రిష్టియన్‌ను నియమించారు. జగన్ నిర్ణయానికి,చంద్రబాబు నిర్ణయానికి పెద్దగా తేడాలేదని గుర్తించాలి. తిరుమలను ప్రక్షాళనచేస్తా... తిరుమలను పరమ పవిత్రంగా మారుస్తానని చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగాను ప్రకటించారు. కొత్త ఇవోగా శ్యామలరావును పంపించారు. జెఇవోగా వెంకయ్య చౌదరిని పంపారు. ఆ తరవాత జగన్ హయాంలో లడ్డూ కల్తీ జరిగిందని గగ్గోలు మొదలయ్యింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన మొదలయ్యింది. ఆందోళనలు, ధర్నాలు,సనాతన ధర్మం ఇలా..పోరాటాలు సాగాయి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మాన్ని భుజానికి ఎత్తుకున్నాయి. అయితే ఇదంతా మంచికే అనుకునే సమయంలో కుండెడు తేనులో నీటిబొట్టు వదిలినట్లుగా తిరుమల పవిత్ర వ్యవహారం సాగింది. టిటిడి బోర్డులో ఆధ్యాత్మికతకు చోటిస్తారని అంతా భావించారు. తిరుమల వ్యవహారాలను చక్కిదిద్దుతానన్న చంద్రబాబు ప్రకటనను నమ్మారు. కానీ చంద్రబాబు తన చాణక్యాన్ని ప్రదర్శించి, తన రాజకీయపోరాటానికి మద్దతుగా నిలిచిన ఓ టీవీ ఛానల్ యజమాని బిఆర్ నాయుడును టిటిడి ఛైర్మన్ పదవికి ఎంపికచేశారు. నిజానికి ఇంత ఉదాత్తమైన పదవిని ఆధ్యాత్మిక ప్రయాణం సాగిస్తున్న ఎందరో మహానుభావుల్లో ఒకరిని ఎంపికచేస్తారి అంతా అనుకున్నారు. ఎందుకంటే చంద్రబాబు అలాంటి వాగ్దానాలు చేశారు. అలాంటి వారిని ఎవరినైనా ఎంపిక చేస్తారని భావించారు. రాజకీయంగా నిస్వార్థంగా ఉన్నవారిని ఎంపిక చేసి, తిరుమల శ్రీవారిని భక్తులకు చేరువ చేస్తారని నమ్మారు. నేను మారానని చెప్పిన చంద్రబాబు మారలేదని రుజువు చేసుకున్నారు. మొత్తంగా టీటీడీ పాలకమండలి నియామకంలో గందరగోళం నెలకొంది. టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు, కొందరు సభ్యులపై విమర్శలు వచ్చినా ...నిర్ణయం మారలేదు. మిడ్ నైట్ మసాలా షో నడిపిన వాళ్లకి టీటీడీ బాధ్యతలా..? అంటూ సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. కొందరు ఇతర రాష్ట్రాల సభ్యులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మికత కోసం పాటుపడుతున్న ఏ ఒక్కరూ ప్రస్తుత పాలకమండలిలో చోటు దక్కించుకోలేదు. నిజంగానే తిరుమల పవిత్రతను కాపాడాలన్నా, పటిష్టంగా మార్చాలన్నా అనేకమంది అకింత భావంతో పనిచేస్తున్నవారు ఉన్నారు. మాజీ డిజిపి అరవిందరావు ఉన్నారు. ఆయన ఎపికి చెందిన వారే. గతంలో సిఎస్‌గా, టిటిడి ఇవోగా పనిచేసిన ఎల్వీ సుబ్రమణ్యం ఉన్నారు. ఐవైఆర్ కృష్ణారావు లాంటి వారు ఉన్నారు. వీరంతా ఇవోలుగా బాగా పనిచేసిన అనుభవం కలిగిన వారు. వీరు కాకుండా రాజకీయంగా నిస్వార్థంతో ఉన్నవారు కూడా ఉన్నారు. కానీ వీరెవ్వరూ ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లకు ఆనలేదు. కారణం ఏమంటే ఇలాంటి వారితో ..తనకు పెద్దగా రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు కనుక. ఇకపోతే ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి కూడా పాలకమండలిలో చోటు దక్కలేదు. టీటీడీ పాలక మండలిలో బ్రాహ్మణులకు మొండి చెయ్యి ఇచ్చారు. ఏపీ నుంచి ఒక్క బ్రాహ్మణ వ్యక్తికి కూడా టీటీడీలో చోటు దక్కలేదు. సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీని గాలికి వదిలేశారు. టీడీపీ మేనిఫెస్టోలో టీటీడీ పాలకమండలిలో ఒక బ్రాహ్మణ వ్యక్తికి సభ్యులుగా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు. బీఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ పదవి ఇస్తారని ఎవరు కూడా ఊహించి ఉండరు. అందుకే ఇప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియామకం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ నాయుడుతో ఎన్నికల కంటే చాలా ముందే టీడీపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే టిడిపికి ఆయన సారథ్యంలోని ఛానల్ బహుళ ప్రచారం నిర్వహించింది. ఇదంతా ఒక ఎత్తయితే రాష్ట్ర విభజన జరిగిన తరవాత తెలంగాణ ఎమ్మెల్యలేను అవమానాలకు గురిచేస్తున్నారు. వారి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. మనమంతా ఒక్కటే.. అన్నదమ్ముల్లా కలసి ఉందామని చెబుతున్న వారు తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో(టీటీడీ) తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు రద్దు చెయ్యడం చాలా బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇప్పటికే పేర్కొన్నారు. టీటీడీలో తెలంగాణ భక్తులకు దర్శనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. టీటీడీ ఇప్పటికైనా తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు తీసుకొని దర్శనాలు కేటాయించాలని చేసిన డిమాండ్‌పై చంద్రబాబు స్పందించక పోవడం దారుణం కాక మరోటి కాదు. డిసెంబర్‌లో జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలందరూ కలిసి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుదని కూడా హెచ్చరిం చారు. కాగా శ్రీవారి దర్శనా నికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే విషయాన్ని డయల్ యువర్ ఈఓలో శ్యామలా రావు స్వయంగా చెప్పిన విషయాన్ని అనిరుధ్ రెడ్డి ప్రస్తావించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తు న్నామని చెప్పారని తెలిపారు. అందుకే 'తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు టీటీడీ రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సమన్యాయం, గౌరవం కల్పించాలి. తెలంగాణలో భద్రాచలంతో పాటు ముఖ్య పుణ్యక్షేత్రాలలో ఏపీ ప్రజాప్రతినిధులకు ప్రాముఖ్యత ఇచ్చి గౌరవిస్తున్నారు. తిరుమలలో కూడా తెలంగాణ సిఫారసు లేఖలు దర్శనాలు కేటాయించి గౌరవించాల్సి ఉంది.

# మరీ ఇంత నీచమా



దివంగత రాజశేఖర రెడ్డి కుటుంబం బజారున పడింది. నిన్నటి దాకా వివేకానంద రెడ్డి హత్య నేపథ్యంలో కుటుంబంలో గొడవలు ఏర్పడగా, ఇప్పుడు ఆస్తుల వివాదం తెర మీదకు వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు పదహారు మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వీరిలో కాసు బ్రహ్మానంద రెడ్డికి మినహా మిగతా అందరికీ పిల్లలు ఉన్నారు. చాలా మంది ముఖ్యమంత్రుల పిల్లలు ఎవరో, ఇప్పుడేం చేస్తున్నారో, ఎక్కడ ఉంటున్నారో కూడా చాలా మందికి తెలియదు. మాజీ ముఖ్యమంత్రుల పిల్లల్లో ఒక్క జగన్మోహన్‌రెడ్డి మాత్రమే రాజశేఖర రెడ్డి వారసత్వంతో ముఖ్యమంత్రి కాగలిగారు. అదే సమయంలో రాజశేఖర రెడ్డి కుటుంబంలో మరే ఇతర మాజీ ముఖ్యమంత్రుల ఇళ్లలో జరగని విధంగా గొడవలు కూడా తార స్థాయికి చేరాయి. అధికారంతో పాటు సంపద కూడా పోగవడంతో పంపకాల్లో వివాదం ఏర్పడింది. అటు అధికారంలోనూ, ఇటు సంపద పంపిణీలోనూ అన్న జగన్మోహన్‌రెడ్డి తనకు న్యాయం చేయలేదన్న ఆవేదనతో చెల్లి షర్మిల రాజకీయంగా వేరు కుంపటి పెట్టుకున్నారు. ఏ పార్టీని అంటిపెట్టుకొని రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారో ఆ పార్టీ తనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదని ఆగ్రహించి జగన్‌రెడ్డి సొంత పార్టీ పెట్టుకొని ముఖ్యమంత్రి కాగా, చెల్లి షర్మిల తన తండ్రి నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకే రాష్ట్ర అధ్యక్షురాలిగా ఇప్పుడు ఉన్నారు. ఈ నేపథ్యంలో వారి మధ్య ఉన్న ఆస్తుల వివాదం తెర మీదకు వచ్చింది. తాను ఆశించిన రాజ్యసభ పదవి లభించి ఉంటే అన్నతో షర్మిల విభేదించి ఉండేవారు కాదు. వైసీపీలో తన పాత్ర లేకుండా పోవడానికి వదిన భారతి కారణం అన్నది షర్మిల భావన! అదే సమయంలో రాజశేఖర రెడ్డి సొంత తమ్ముడైన వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాశ్ రెడ్డికి జగన్ దంపతులు వత్తాసు పలకడం కూడా రాజశేఖర రెడ్డి కుటుంబంలో విభేదాలు భగ్గుమనడానికి ప్రధాన కారణమైంది. ఇప్పుడు అన్నాచెల్లెళ్ల మధ్య ఆస్తుల వివాదం కూడా వచ్చిపడింది. దీంతో రాజశేఖర రెడ్డి భార్య శ్రీమతి విజయలక్ష్మి నోరు విప్పాల్సి వచ్చింది. కుటుంబ ఆస్తులలో జగన్, షర్మిలకు సమాన హక్కు ఉందని, అలా ఉండాలన్నది రాజశేఖర రెడ్డి ఆజ్ఞ అని ఆమె బహిరంగ లేఖ ద్వారా తేల్చి చెప్పారు. రాజశేఖర రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆస్తుల విషయంలో గానీ, మరే విషయంలో గానీ ఏమనుకున్నదీ చెప్పగలిగే సజీవ సాక్ష్యం విజయలక్ష్మి మాత్రమే. అయితే విజయలక్ష్మి చెప్పిన విషయాలతో జగన్మోహన్‌రెడ్డితో పాటు ఆయనకు మద్దతు ఇస్తున్న వారు విభేదిస్తున్నారు. సోషల్ మీడియాలో పలువురు పోస్టులు, వీడియోల రూపంలో జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచారు. ఆస్తుల్లో వాటా ఉన్న మాట నిజమైతే షర్మిలపై కేసులు ఎందుకు లేవు? ఉమ్మడి ఆస్తులైతే ఎంఓయూ అవసరం ఏమిటి? వంటి ప్రశ్నలను లేవనెత్తడంతో పాటు షర్మిలను విలన్‌గా ప్రొజెక్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. తాజా ఎన్నికల్లో చిత్తుగా ఓడిన తర్వాత కూడా జగన్‌రెడ్డికి మద్దతుగా సోషల్ మీడియాలో అంతమంది నిలబడడం ఆశ్చర్యంగా ఉంది. దీన్నిబట్టి వారందరినీ జగన్‌రెడ్డి బాగా సంతృప్తిపరుస్తున్నట్టు భావించాలి. రాజశేఖర రెడ్డి భార్యగా, కుటుంబ పెద్దగా విజయలక్ష్మి చెప్పిన అంశాలతో కూడా జగన్ మద్దతుదారులు విభేదించడం ఆశ్చర్యం కలిగించింది అప్పట్లో ఏమి జరిగిందో చెప్పగలిగే అర్హత విజయలక్ష్మికి కాక మరెవరికి ఉంటుంది? రాజశేఖర రెడ్డి జీవించి ఉన్నప్పుడు, తర్వాతా ఏం జరిగిందో ఆమెకు తెలియకుండా ఎలా ఉంటుంది? అయినా విజయలక్ష్మి చెబుతున్న దాంట్లో వాస్తవం లేనట్టుగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆ ఆస్తులు ఎలా వచ్చాయి? అవి అక్రమ ఆస్తులా? సక్రమ ఆస్తులా? అన్న అంశాలు మరుగున పడిపోయాయి. అన్న, చెల్లెలు ఏ ఆస్తుల కోసం గొడవ పడుతున్నారో ఆ ఆస్తులన్నీ అక్రమ సంపాదన అంటూ సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసి జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా చార్జిషీట్లు కూడా దాఖలు చేశాయి. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే క్విడ్ ప్రో కో అనే పదం ప్రాచుర్యంలోకి వచ్చింది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి అంతులేని సంపదను పోగేసుకున్నారని, పలు కంపెనీలు ఏర్పాటు చేశారని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. ఇందులో నిజం ఉందా? లేదా? అన్నది న్యాయస్థానంలో తేలాల్సి ఉంది. వ్యవస్థలను, వ్యక్తులను ప్రభావితం చేస్తుండటం వల్ల సదరు కేసులు విచారణకు నోచుకోకుండా మూలుగుతున్నాయి. జగన్‌రెడ్డి నిజంగానే అనితర సాధ్యమైన తెలివితేటలతో సదరు ఆస్తులను సమకూర్చుకొని ఉంటే విచారణలో జాప్యం జరగకుండా సహకరించి తాను నిర్దోషినని రుజువు చేసుకుంటే ఏ గొడవా ఉండదు. అలా జరగడం లేదంటేనే అనుమానాలు బలపడుతున్నాయి. వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో కూడా ఇదే జరుగుతోంది. ఈ కేసు విచారణ జరిగే అవకాశం కనుచూపు మేరలో కనిపించడం లేదని హైకోర్టు న్యాయమూర్తి స్వయంగా వ్యాఖ్యానించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో అక్రమాస్తులో, సక్రమాస్తులో నిర్ధారణ కాని ఆస్తుల పంపకాలపై అన్నాచెల్లెళ్ల మధ్య విభేదాలు రాజుకున్నాయి. ఆస్తి పంపకాలలో కూతురికి అన్యాయం జరగడాన్ని జీర్ణించుకోలేని విజయలక్ష్మి నోరు విప్పారు.అపార్థం చేసుకోవద్దు పెద్దమ్మా.. ఇప్పుడు విజయలక్ష్మి లేఖలోని అంశాల విషయానికి వద్దాం. ఆస్తులు ఎలా పంచుకోవాలో రాజశేఖర రెడ్డి స్పష్టంచేశారని విజయలక్ష్మి చెబుతున్నందున అలా ఎలా? అని అడిగే అర్హత ఇతరులకు, ముఖ్యంగా జగన్ మద్దతుదారులకు ఉండదు. షర్మిల వాదనలో పస లేదని రాజశేఖర రెడ్డి తోడల్లుడైన వైవీ సుబ్బారెడ్డి, అప్పటి ఆడిటర్, అవినీతి కేసుల్లో ఏ%-%2గా ఉన్న విజయసాయి రెడ్డితో జగన్‌రెడ్డి చెప్పించడంతో విజయలక్ష్మి రంగప్రవేశం చేశారు. ఇదీ నిజం అంటూ బహిరంగ లేఖ రాశారు. అయినా సోషల్ మీడియాలో జగన్ మద్దతుదారులు విజయలక్ష్మిపై కూడా ప్రశ్నలు సంధిస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారి పిల్లలు ఎవరూ కూడా ఇలా ఆస్తుల కోసం కొట్టుకోలేదన్న విషయాన్ని జగన్ మద్దతుదారులు విస్మరిస్తున్నారు. విజయలక్ష్మి లేఖ తర్వాత ఆస్తుల్లో షర్మిలకు సమాన హక్కు ఉన్న పక్షంలో ఎంఓయూ రాసుకోవాల్సిన అవసరం ఏమి వచ్చిందని వైసీపీ నాయకులు కూడా ప్రశ్నిస్తున్నారు. మామూలుగా అయితే ఇందులో లాజిక్ ఉంది. ఎంఓయూ అవసరం ఏమిటో తెలియాలంటే రాజశేఖర రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఏమనుకున్నారో, ఏం జరిగిందో తెలుసుకోవాలి. ముందుగా విజయలక్ష్మి తన లేఖలో పేర్కొన్న విషయాలు నిజం కాని పక్షంలో వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి వాటిని ఎందుకు ఖండించలేదో చెప్పాలి. ఎందుకంటే విజయలక్ష్మి చెప్పినవన్నీ అక్షర సత్యాలని ఆ ఇద్దరికీ తెలుసు. అందుకే వారు అబద్ధాలు చెప్పారని విజయలక్ష్మి అన్నప్పటికీ నోరు మెదపడం లేదు. షర్మిలకు వ్యతిరేకంగా, జగన్‌కు అనుకూలంగా వైవీ సుబ్బారెడ్డి విలేఖరుల సమావేశం పెట్టిన తర్వాత.. ఆయన కుమారుడు విజయలక్ష్మి వద్దకు వెళ్లి 'మా నాన్నను అపార్థం చేసుకోవద్దు పెద్దమ్మా. జగన్ వద్ద మేం జీతగాళ్లం మాత్రమే. మమ్మల్ని అర్థం చేసుకోండి' అని చెప్పుకొన్నారు. ఇది నిజమో కాదో జగన్ మద్దతుదారులు తెలుసుకోవాలి. దీన్నిబట్టి ఎవరు చెబుతున్నది నిజమో? ఎవరి పక్షాన ధర్మం ఉందో? ఎవరు న్యాయం చేయాలనుకుంటున్నారో? ఎవరు అన్యాయం చేస్తున్నారో స్పష్టమవుతుందిసాయీ.. బిడ్డకు అన్యాయం జరగొద్దు! రాజశేఖర రెడ్డి జీవించి ఉన్నప్పుడే ఆస్తుల పంపకం ఎందుకు జరగలేదన్నది ఇప్పుడు కీలకం. వాస్తవానికి 2004కు ముందు రాజశేఖర రెడ్డికి ఉన్న ఆస్తులను జగన్, షర్మిల మధ్య పంచారు. తంటా అంతా 2004లో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సమకూరిన ఆస్తుల విషయంలోనే. అధికారాన్ని అడ్డుపెట్టుకొని నెలకొల్పిన కంపెనీలు, సమకూర్చుకున్న ఆస్తులు జగన్‌రెడ్డి పేరు మీదనే ఎందుకున్నాయో ఆడిటర్‌గా ఉన్న విజయసాయి రెడ్డికి తెలుసు. ఒక దశలో విజయసాయి రెడ్డిని రాజశేఖర రెడ్డి పిలిపించుకొని 'సాయీ.. ఆస్తులు, కంపెనీలు అన్నీ జగన్‌రెడ్డి పేరు మీదనే ఎందుకు ఏర్పాటు చేస్తున్నావు? మా షర్మిల పరిస్థితి ఏమిటి? ఆమెకు కూడా సమానంగా వాటా ఉండాలి. నా భార్య విజయలక్ష్మి పేరిట ఆస్తులు ఏమీ వద్దు' అని ఆయన స్పష్టంచేశారు.

# అమెరికా ఎన్నికల్లో నరాలు తెగే ఉత్కంఠ!




అమెరికా ఎన్నికల్లో నరాలు తెగే ఉత్కంఠ. ఏం జరుగుతుందో తెలియని స్థితి. పది రోజులుగా వివిధ సంస్థలు జరుపుతున్న సర్వేలు స్థిరంగా ఒకశాతానికి అటూ ఇటూగా డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ వైపే మొగ్గుచూపాయి. ఈ స్వల్ప తేడా ఓటింగ్ సమయానికి ఏ మాత్రం అటూ ఇటైనా ఫలితాలు తారుమారౌతాయి. గతంలో 2016లో సర్వేలన్నీ హిల్లరీ క్లింటన్ గెలుస్తారని చెప్పినప్పటికీ డోనాల్డ్ ట్రంప్ గెలిచాడు. అయితే దేశం మొత్తంగా జనం వేసిన ఓట్లు చూస్తే హిల్లరీకి 30లక్షలకు పైగా మెజారిటీ వచ్చినప్పటికీ 538 ఎలక్టరల్ కాలేజీలో ట్రంప్‌కు మెజారిటీ వచ్చింది. రెండువేల సంవత్సరంలో కూడా ఇదే మాదిరి ఫలితాలు వచ్చాయి. అదే మరోసారి పునరావృతం అవుతుందా? అంటున్న వారు కూడా లేకపోలేదు. ఎలక్టరల్ కాలేజీలో ఇద్దరికీ సమంగా వస్తే వాటితో పాటు ప్రతి రాష్ట్రం ఒక ఓటు చొప్పున వేసి ఫలితాన్ని నిర్ధారిం చాల్సి ఉంటుంది. అమెరికా చరిత్రలో ఇప్పటికి మూడు సార్లు అలా జరిగింది. ఈ సారి అదే పరిస్థితి వస్తే మొత్తం 50రాష్ట్రాలలో రిపబ్లికన్లు 26చోట్ల అధికారంలో ఉన్నందున ఒక్క ఓటు మెజారిటీతో ట్రంప్ గెలిచే అవకాశాలు లేకపోలేదు. ఇవన్నీ వివిధ దృశ్యాల ఊహాగానాలే. గత ఎన్నికల్లో జో బైడెన్‌కు 306, ట్రంప్‌కు 232 ఓట్లొచ్చాయి. అంతకు ముందు ఎన్నికల్లో ట్రంప్‌కు 304, హిల్లరీ క్లింటన్‌కు 227, ఇతరులకు ఏడు ఓట్లొచ్చాయి.

సాంప్రదాయంగా డెమొక్రాట్లు, రిపబ్లికన్లకు మెజారిటీ వచ్చే రాష్ట్రాలలో అదే పరిస్టితి ఉన్నప్పటికీ ఏడు రాష్ట్రాలలో ఓటర్ల నాడి ఎలా ఉందో తెలియటం లేదు. వీటిని స్వింగ్ రాష్ట్రాలు అంటున్నారు. అంటే ఎటుమొగ్గేదీ చివరివరకు తెలియదు. పదిశాతం మంది రెండు రోజుల ముందువరకు ఎవరికి ఓటువేసేదీ నిర్ణయించు కోలేదని చెబుతున్నారు. ఏడింటిలో గత ఎన్నికల్లో ఆరుచోట్ల డెమొక్రాట్లు మెజారిటీ తెచ్చుకోగా ఒక రాష్ట్రంలో రిపబ్లికన్లు పైచేయి సాధించారు. బైడెన్ గెలిచాడు. అంతకుముందు ఎన్నికల్లో అధిక రాష్ట్రాల్లో రిపబ్లికన్లు గెలవటంతో ట్రంప్ నెగ్గాడు. తాజా ఎన్నికల్లో ఇది రాసిన సమయానికి నాలుగు రాష్ట్రాలో డెమొక్రాట్లు, మూడుచోట్ల రిపబ్లికన్లు మెజారిటీలో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అందుకే నరాలు తెగే ఉత్కంఠ కారణంగా ట్రంప్-కమల ఈ రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు జరిపారు. లోవా రాష్ట్రంలో గత రెండు ఎన్నికల్లో ట్రంప్‌కు మెజారిటీ వచ్చింది. తాజా సర్వేలో అక్కడి మహిళాఓటర్లు కమల వైపు మొగ్గు చూపుతున్నట్లు సర్వేలు వెల్లడించాయి. స్వింగ్ రాష్ట్రాలన్నింటా ఇదే వైఖరి ఉంటుందని ట్రంప్ విజయంపై ఆశలు పెట్టుకున్న బెట్టింగ్ బంగార్రాజులు కంగారు పడుతున్నట్లు వార్తలు. అమెరికా ఎన్నికల సమయంలో తిమ్మినిబమ్మిని చేయటంలో మీడియా, సామాజిక మాధ్యమాలు పెద్ద పాత్రనే పోషిస్తాయి గనుక చివరి క్షణంలో వచ్చే ఇలాంటి వార్తలను ఎంతవరకు నమ్మాలో తెలియదు. మహిళలు, రెడ్ ఇండియన్లు (అమెరికాలో ఆదివాసులు), వలసొచ్చిన వారు,స్పానిష్ భాష మాట్లాడే వారంతా ట్రంప్‌ను ఓడించేందుకు ముందుగానే పోలింగ్ కేంద్రాలకు వచ్చినట్లు కూడా కొన్ని వార్తలొచ్చాయి.గత ఎన్నికల్లో స్వింగ్ రాష్ట్రాలన్నింటా రెడ్ ఇండియన్లు డెమొక్రాట్లవైపు మొగ్గటంతో స్వల్ప మెజారిటీలతో బైడెన్ గెలిచాడు. పోలింగ్ తరువాత తమ విజయ రహస్యాన్ని వెల్లడిస్తామని న్యూయార్క్ సభలో ట్రంప్ ప్రకటించాడు. అంతకు ముందు భారీ సంఖ్యలో పోల్ అవుతున్న ముందస్తు ఓట్లను చూస్తే అక్రమాలు జరుగుతున్నట్లుగా అనుమానం ఉందని ట్రంప్ అన్నాడు. అమెరికా దురాక్రమణకు గుర్రైందంటూ రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నాడు. పరుషపదజాలం, నోటి దురుసు సరేసరి. ఈ వ్యాఖ్యలపై వెలువడుతున్న భాష్యాలను చూస్తే తన ఓటమిని ట్రంప్ పసిగట్టాడని, అందుకే తాను ఓడితే ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లే అని ప్రచారం చేస్తున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఓటమిని అంగీకరించకుండా 2021జనవరి ఆరున ఫలితాలను ఖరారు చేసే అమెరికా అధికార కేంద్రం కాపిటల్ హిల్‌పై తన అనుచరులతో చేయించిన దాడి పునరావృతం అవుతుందేమో అని కూడా భయపడుతున్నారు. ఇలాంటి ఫాసిస్టు శక్తిని ఓడించాలని అమెరికా కమ్యూనిస్టు పార్టీ ఓటర్లకు పిలుపునిచ్చింది. ప్రాజెక్టు 2025పేరుతో అమెరికాను అగ్రస్థానంలో నిలుపుతానంటూ కార్మికవ్యతిరేకమైన అజెండా తో ట్రంప్ ముందుకు వచ్చినట్లు పేర్కొన్నది.

# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్

-ప్రభుత్వం కీలక నిర్ణయం

-నేడు ఉత్తర్వుల జారీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

పజా స్వేచ్ఛ
సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో శ్రీధర్‌బాబు,దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, బి.వెంకటేశం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,దామోదర్ రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశం తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నిన్న (ఆదివారం) రాత్రి సమావేశమయ్యారు. ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా..న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం అభిప్రాయపడ్డారు. అందరి అభిప్రాయాల మేరకు వెంటనే ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని,అందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారమే జారీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం సమీక్షించింది.ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మాజీ ఎంపీ,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-బహిరంగ విచారణ కార్యక్రమాల వాయిదా**

వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణ కార్యక్రమాలు వాయిదా పడ్డాయి.బీసీ సామాజిక ఆర్థిక కుల సర్వే కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ నియమించాలని నిర్ణయించిన నేపథ్యంలో విచారణ వాయిదా పడింది. ఇప్పటికే బీసీ కమిషన్‌కు కుల సర్వే చేసేందుకు ప్రత్యేక కమిషన్‌గా ప్రభుత్వం ఉత్తర్వులివ్వగా.. బీసీ కులగణన సర్వే బాధ్యత కూడా కమిషన్ తీసుకొంది. కాగా..పూర్వ ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్,నిజామాబాద్, కరీంనగర్, మెదక్,వరంగల్‌లో బహిరంగ విచారణను పూర్తి చేసింది.మిగతా జిల్లాల్లో బహిరంగ విచారణ కార్యక్రమం జరగాల్సి ఉంది.ప్రత్యేక కమిషన్‌ను వేస్తున్న నేపథ్యంలో బీసీ కమిషన్ సోమవారం సమావేశం కానుంది. సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పెంపుపై నిర్వహించాల్సిన తదుపరి బహిరంగ విచారణ షెడ్యూలు ఖరారు చేయనుంది.

# ఎప్పుడూ నల్లకోటు లో కనిపించే జడ్జిగారు, ఈరోజు ఆశ్చర్యంగా తెల్ల కోటుతో దర్శనమిచ్చారు.

పజా స్వేచ్ఛ
"సార్ ఈరోజు మీరు డాక్టర్ లాగా ఉన్నారు"" ఈ కేసుకు ఇలానే ఉంటే నయమనిపించింది" అని నవ్వుతూ ముందుకు సాగారు జడ్జిగారు.

"వాది ప్రతివాదులను ప్రవేశపెట్టండి" కుర్చీ లో కూర్చుంటూ చెప్పారు జడ్జిగారు.'అయ్యా నా పేరు రామయ్య. ఇటీవల నా శరీర అవయవాలు నేను చెప్పినట్లు వినటం లేదు.సరిగా పనిచేయడం లేదు. ఏమైనా అందామంటే మొండి కేస్తున్నాయి. వీటి వలన నేను తీవ్ర అనారోగ్యానికి లోనవటమే కాక భరించలేని బాధ అనుభవిస్తున్నాను. అందుకని నేను నా అవయవాల మీద కేసు పెట్టాను" అమాయకంగా చెప్పాడు రామయ్య." దీనికి శరీర అవయవాలు ఏమంటున్నాయి వాటిని ప్రవేశపెట్టండి" జడ్జిగారు ఆదేశించారు.' అయ్యా నా పేరు గుండె. శరీర కష్టమంతా నాది. అయినప్పటికిని నేను ఎంత కష్టపడుతున్న రక్తనాళాల్లో కొవ్వు పేరుక పోయి అన్ని అవయవాల మాట అటు ఉంచి, నాకే సరిపడా రక్తాన్ని అందించుకోలేని దుస్థితిలో ఉన్నాను."మరి ఈ విషయం మీ యజమానికి చెప్పావా?" "చెప్పాను సార్, ఒక్కసారి అలసటగా అనిపించాను. మరోసారి తల తిరుగుతున్నట్లు ఇంకోసారి ఎడమ చేతి వైపు లాగుతున్నట్లు, మరోసారి కొద్దిపాటి చాతినొప్పి, వాంతులు తల నొప్పి ఇలా అన్ని రకాలుగా చెప్పి చూశాను సార్ కాని తను పట్టించుకోలేదు"'"నిజమే నా రామయ్య?"నిజమే కానీ అది గుండె నొప్పి అనుకోలేదయ్యా'"ఒకే, గుండె నువ్వు వెళ్లొచ్చు. తర్వాత ఎవరు?""అయ్యా నా పేరు కాలేయం.. శరీరంలో బండ చాకిరీ చేస్తాను. దాదాపు శరీరంలోని 120 పనులు నేనే చేస్తూ ఉంటాను, నన్ను రసాయన కర్మాగారం అని కూడా పిలుస్తారు. అటువంటిది నాకు హెపటైటిస్ వైర స్ సోకితే ఈ రామయ్య కనీసం పట్టించుకోలేదు. నేను ఒకటి కాదు రెండు కాదు దాదాపు పది సంవత్సరాల పోరాడి ఇక చేసేది లేక పనిచేయడం అనుకున్నాను "నిజమైనా రామయ్య?"జడ్జ్ గారు అడిగారు" అయ్యో నాకు తెలియదు అయ్యా. ఆ విషయం కాలేయం నాకు చెప్పనే లేదు'"చెప్పాను సార్! ఒకసారి కాదు, వందలసార్లు, కడుపులో ఉబ్బరం కలిగించాను, గ్యాస్ ఉత్పత్తి చేశాను, కోవ్వు పదార్థాలు అరగకుండా చేశాను,కళ్ళు చర్మం మూత్రము అన్నిటినీ పసుపు రంగులోకి మార్చాను. అయినా తన పట్టించుకోలేదు. చివరకు నీరసము తెప్పించాను. బరువు తగ్గించాను. వెంట్రుకలని తెల్లగా మార్చాను. అయినా తన పట్టించుకోలేదు."జడ్జి గారికి విషయం అర్థమైంది. సరే కాలేయం నువ్వు వెళ్ళవచ్చు తర్వాత?" 'అయ్యా నా పేరు ఊపిరితిత్తులు. నేను ప్రాణాధార అవయవాన్ని అయినప్పటికీ (క్రానిక్ అప్స్ట్రక్టివ్ పలమరి డిసీస్) ద్వారా ఏడాదికి 3.2 మిలియన్ మరణాలు జరుగుతున్నాయి. దీనితో పాటుగా లోయర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్స్ కూడా ఆరోగ్యాన్ని పూర్తిగా హరిస్తున్నాయి. అయినప్పటికిని రామయ్య నన్ను పట్టించుకోలేదు"



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

"నీ అనారోగ్యం నుంచి రామయ్య కు తెలియ చెప్పావా ?"శ్వాస తక్కువగా ఉండటం, దగ్గు, చాతిలో నొప్పి, అలసట, నాలుక పెదాలు నీలి రంగులోకి మారటం ద్వారా చాలాసార్లు చెప్పాను. కానీ తను పట్టించుకోలేదు'"సరే ఇంకా ఎవరైనా ఉన్నారా?నా పేరు మెదడు సార్, అన్ని అవయవాలను పట్టించుకోనే నన్నే రామయ్య పట్టించుకోలేదు. తల తిరుగుతుంది అని చెప్పిన, తలనొప్పి అని చెప్పిన, సరిగా నిద్ర లేకపోయినా, దేన్ని లెక్కచేయకుండా నన్ను నా మానాన వదిలేసాడు"వాపోయింది మెదడు.జడ్జి గారికి విషయం అర్థమైనట్టు సరే అన్నారుచివరికి జడ్జిగారు రామయ్య వైపు తిరిగి "సరే ఇంతకీ ఏమంటావు రామయ్య ?" అన్నారు "ఇవేమీ నాకు తెలియదయ్యా'""తెలుసుకోవాలి రామయ్య , మాతృభాష, దేశ భాష, లాగానే దేహానికి ఒక భాష ఉంటుందని మనుషులందరూ తెలుసుకోవాలి. దేహంలోని అవయవాలు ప్రతిసారి మీకు ఏదో ఒకటి చెప్పడానికి ప్రయత్నిస్తూ ఉంటాయని, వాడి గోడును మనం ఆలకించాలని తెలుసుకోవాలి. 40 వయసు వచ్చేవరకు దేహం నువ్వు చెప్పినట్లు వింటుందని, తరువాత దేహం చెప్పినట్లు నువ్వు వినాల్సి ఉంటుందని ఖిషయం మనం గుర్తు ఎరగాలి."కొనసాగించారు "గాయాలు మానకపోతే జింకులోపమని, కండరాల బలహీనతకు పొటాషియం లోపం అని,అలసట కండరాలు పట్టేస్తుంటే మెగ్నీషియం లోపమని, హృదయ స్పందనలోఅసాధారణ కదలిక ఉంటేఅది మాంగనీస్ లోపమని,గోర్లు మెత్తబడటం ఎముకలు గుల్ల బారటం మోకాళ్ళ నొప్పులు ఉంటే అది క్యాల్షియం లోపమని, అలసట, చర్మం తెల్లబడటం, తలనొప్పి ఉంటే అదే రక్తహీనత .. ఐరన్ లోపం అని, ఇది అంతా దేహ భాషలోని అక్షరమాలని అందరికీ తెలిసి ఉండాలి. అన్ని భాషల కంటే దేహభాష మిన్న అన్న నిజం పది మందికి తెలియాలి.."నా ఈ తీర్పు యొక్క ప్రధాన ఉద్దేశం, అవయవాలను పట్టించుకోని రామయ్య ను శిక్షించడం కాదు. ఆ పని అవయవాలు చేస్తానే ఉన్నాయి. మిగలవారైనా దేహ భాషను నేర్చుకొని అవయవాల అలసటను ఆలకించాలని, దానికోసం ఈ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయమని ఆదేశిస్తూ ముగిస్తున్నాను."తీర్పు చెప్పిన జడ్జిగారు తిరిగి నల్లకోట్లకి మారి కోర్టు నుంచి బయటకు నడిచారు.'కణం"ఆరోగ్యంగా ఉంటే "కణజాలాలు" ఆరోగ్యంగా ఉంటాయి."కణజాలాలు" ఆరోగ్యంగా ఉంటే "అవయవాలు" ఆరోగ్యంగా ఉంటాయి.అవయవాలు ఆరోగ్యంగా ఉంటే ఈ "దేహం" ఆరోగ్యంగా ఉంటుంది.

# శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం



ఎల్బీనగర్ నవంబర్ 4/ పజా స్వేచ్ఛ
లింగోజిగూడా డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ నందు ఉన్న శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి వారి దేవాలయం నందు నూతనంగా నిర్మించిన యంత్ర ప్రతిష్ట,ధ్వజ ప్రతిష్ట కార్యక్రమం మరియు శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్,ప్రకాష్, యాదిరెడ్డి, వెంకట్ రెడ్డి, బీరప్ప, సత్తయ్య, రాములు, భిక్షపతి, జంగయ్య, ఐలయ్య, మల్లేష్,రమేష్, ఏకానందం మరియు సీనియర్ భారస నాయకులు జగన్నాథ్ రెడ్డి మరియు దేవాలయం కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలని కార్పొరేట్ కమిషనర్ కు వినతి

-కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి




ఎల్బీనగర్ నవంబర్ 4 /పజా స్వేచ్ఛ
గడ్డిఅన్నారం డివిజన్ అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్కు కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి వినతి. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో గడ్డిఅన్నారం డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధి దీపాలు, రోడ్లు, శ్రీకృష్ణ నగర్ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# జిల్లా ఎస్పీని కలిసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్.



జగిత్యాల టౌన్/ పజా స్వేచ్ఛ
జగిత్యాల జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది చీటి రామకృష్ణ రావు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిపి రామకృష్ణ రావు ఎస్పీ అశోక్ కుమార్ కు మొక్కను అందించగా శుభాకాంక్షలు తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన

## గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టి తిరుపతిరెడ్డి...

పజా స్వేచ్ఛ న్యూస్ చెన్నారావుపేట:
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టి తిరుపతిరెడ్డి సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన బొమ్మెర సాంబలక్ష్మి కి రూ.20,500, మహమ్మద్ అమీర్ రూ.30,500 మొత్తం రూ.51,000 వేలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొండికేస్తున్న మిల్లర్లు .. మొదలుకాని కొనుగోళ్లు!

## వడ్ల కొనుగోలులో వీడని పరేషాన్..!!

-ఓ వైపు వర్షాలతో రైతుల్లో గుబులు
-రాష్ట్రవ్యాప్తంగా 7,572 కొనుగోలు సెంటర్లకు ఇప్పటికి మొదలైనవి 4,598 కేంద్రాలే
-మిల్లర్లతో పూర్తికాని చర్చలు.. రైతుల ఎదురుచూపులు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

పజా స్వేచ్ఛ, హైదరాబాద్

రాష్ట్రంలో ధాన్యం దింపుకోవడానికి మిల్లర్లు మొండికేస్తుండడంతో చాలాచోట్ల వడ్ల కొనుగోళ్లు షురూ కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 7,572 కొనుగోలు సెంటర్లు ఓపెన్ చేయాలని నిర్ణయించగా, ఇప్పటి వరకూ 4,598 సెంటర్లు మాత్రమే చాల్ అయ్యాయి. మొదలైన సెంటర్లలోనూ కొనుగోళ్లు పెద్దగా జరగడం లేదు. సర్కారు తీసుకువచ్చిన కొత్త పాలసీ మిల్లర్లకు మింగుడుపడడం లేదు. ఇన్నాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కొందరు అక్రమార్కులు ఇప్పుడు కఠినమైన నిబంధనలు తీసుకురావడంతో ధాన్యం దింపుకోవడానికి సుముఖత చూపించడం లేదు. ధాన్యం కేటాయించాలంటే క్లీన్చిట్ఉండడంతో పాటు బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలనే నిబంధన వారి ఆగడాలకు అడ్డంకిగా మారింది.

**-మొండికేస్తున్న మిల్లర్లు**

మిల్లర్లకు ధాన్యం కేటాయించాలంటే కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్చేయాల్సిందేనని ప్రభుత్వం కొత్త పాలసీలో స్పష్టం చేసింది. గతంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఇచ్చిన విధానాన్ని బట్టి గ్యారంటీలను సమర్పించేలా నిర్ణయం తీసుకున్నది. సీఎంఆర్ టైంకు ఇచ్చిన మిల్లర్లకు వారికి అప్రూవల్ అయిన మిల్లింగ్ కెపాసిటీకి తగ్గట్టుగా ధాన్యం మద్దతు ధర ఆధారంగా 10 శాతం బ్యాంక్ గ్యారంటీ కానీ లేదా రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యంలో 25 శాతం విలువైన సెక్యూరిటీ డిపాజిట్కానీ చెల్లించాలని షరతు పెట్టింది. అలాగే, సీఎంఆర్ పెండింగ్లో ఉండి డిఫాల్టర్గా మారి పెనాల్టీతో సహా క్లియర్చేసిన మిల్లర్లకు 20 శాతం బ్యాంక్ గ్యారంటీ సమర్పించాలని లేదా అప్రూవ్డ్ మిల్లింగ్ కెపాసిటీలో 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్గా చెల్లించాలని కండిషన్ ఉన్నది. డిఫాల్టర్గా ఉండి పెండింగ్ సీఎంఆర్ క్లియర్చేసి 25శాతం పెనాల్టీ ఎర్రూర్తి చేయకుండా పెండింగ్ పెట్టిన మిల్లర్లకు పెండింగ్లో ఉన్న పెనాల్టీ ధాన్యానికి 25 శాతం బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలని, మిల్లింగ్అప్రూవ్డ్ కెపాసిటీలో 25 శాతం అదనంగా మరో బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని కొత్త పాలసీలో స్పష్టం చేసింది. ఇక డిఫాల్టిమిల్లర్స్కు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం కేటాయించేది లేదని తేల్చి చెప్పింది. అయితే, ఇలా ఒక సీజన్లో సీఎంఆర్ డిఫాల్ట్ అయిన మిల్లులు రాష్ట్రంలో 791 ఉన్నట్టు సివిల్ సప్లయ్స్ డిపార్ట్మెంట్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. రెండు, అంతకంటే ఎక్కువ సార్లు డిఫాల్ట్ అయిన మిల్లులు దాదాపు 386 ఉన్నట్టు తెలుస్తున్నది.

**-కొనుగోళ్లలో వేగం పుంజుకోలే**

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 4,598 కొనుగోలు సెంటర్లు తెరిచారు. అయితే చాల్ అయిన సెంటర్లలోనూ కొనుగోళ్లలో వేగం పుంజుకోలేదు. ధాన్యం దింపుకునేందుకు మిల్లర్లు మొండికేస్తున్నారు. దీంతో జిల్లా అధికారులు మిల్లర్లతో చర్చలు జరుపుతున్నారు. ఇవి ఇంకా కొలిక్కి రాకపోవడంతో కొనుగోళ్లలో జాప్యం జరుగుతున్నది. ఈసీజన్లో ఇప్పటికే వడ్లు వచ్చే జిల్లాలు అయిన నిజామాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లోనూ పూర్తిస్థాయిలో చర్చలు కొలిక్కి రాలేదు.

**-జిల్లాలవారీగా పరిస్థితి ఇది..మెదక్ జిల్లాలో..**

మెదక్ జిల్లాలో 480 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ ఇంకా ధాన్యం కొనుగోళ్లు షురూ కాలేదు. జిల్లాలో మొత్తం 104 రైస్ మిల్లులు ఉండగా.. గడిచిన సీజన్లలో సీఎంఆర్ ఎగ్గొట్టిన రైస్ మిల్లర్లకు ధాన్యం ఇవ్వొద్దని నిర్ణయించారు. కేవలం 44 మిల్లులకు మాత్రమే అర్హత ఉన్నదని తేల్చారు. కాగా ఆ మిల్లర్లు సైతం తమ డిమాండ్లకు ఒప్పుకుంటేనే ధాన్యం దించుకుంటామని చెబుతున్నారు. మిల్లర్లతో అధికారులు జరుపుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ కారణంగా ధాన్యం కాంటా పెట్టడం లేదు. దీంతో వారం, పది రోజులుగా రైతులు కేంద్రాల వద్దే రాత్రింబవళ్లు పడిగాపులు కాయాల్సి వస్తున్నది. మరోవైపు అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలు జలమయమై పెద్ద మొత్తంలో ధాన్యం తడిసి ముద్దవుతున్నది. వర్షాల నుంచి ధాన్యం కాపాడుకోవడం రైతులకు కష్టమవుతున్నది.

**-ఖమ్మం జిల్లాలో..**

ఖమ్మం జిల్లాలో 323 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్లాన్ చేశారు. ఇంతవరకు 124 సెంటర్లను ప్రారంభించారు. కానీ ఒక్కచోట కూడా వడ్ల కొనుగోలు ప్రారంభం కాలేదు. వర్షాల కారణంగా తేమశాతం ఎక్కువగా ఉండటం వల్లనే కొనుగోళ్లు ఆలస్యం అవుతున్నాయని అధికారులు చెబుతున్నారు.

**-నల్గొండ జిల్లాలో..**

నల్గొండ జిల్లాలోని కనగల్ మండలం పొనుగోడు ఐకేపీ సెంటర్ లో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు నెమ్మదిగా సాగుతున్నాయని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోల్లు వేగవంతం పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**-సిద్ధిపేట జిల్లాలో..**

సిద్దిపేట జిల్లాలో మొత్తం 417 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటివరకు 140 సెంటర్లు మాత్రమే ఏర్పాటు చేశారు. ఈ సీజన్లో 3.6 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగ్గా, దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో 140 మిల్లులు ఉండగా వీటికి ఇంతవరకు సీఎంఆర్ అలాట్ మెంట్ జరపలేదు. కొనుగోలులో జాప్యం, అకాల వర్షాలతో ధాన్యం తడుస్తుండడంతో గ్రామాల్లోనే రైతులు రూ.1,950 నుంచి రూ. 2,000 కు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. కేంద్రాలు ప్రారంభమైన చోట 10 రోజులనుంచి రైతులు ధాన్యం కుప్పల వద్ద కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నారు.

**-గద్వాల జిల్లాలో..**

జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 58 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకూ 5 కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేశారు. ఒక క్వింటాలు వడ్లు కూడా కొనుగోలు చేయలేదు. జిల్లాలో 61 రైస్ మిల్లులు ఉన్నాయి. అందులో 11 రైస్ మిల్లులను డిఫాల్ట్ గా గుర్తించారు. 20 రైస్ మిల్లులలో కొంత పెండింగ్ సీఎంఆర్ ఉన్నప్పటికీ వారికి సంబంధించి బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాల్సి ఉన్నది. అదేవిధంగా 30 రైస్ మిల్లులకు ప్రభుత్వం నిర్ణయించిన రూల్స్ ప్రకారం బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాల్సి ఉన్నది. ఇప్పటివరకు ఒక రైస్ మిల్లు కూడా ప్రభుత్వం నిర్ణయించిన రూల్స్ ప్రకారం బ్యాంక్ గ్యారంటీ ఇవ్వకపోవడంతో ఇంకా అగ్రిమెంట్చేసుకోలేదు.

**-రాజన్న సిరిసిల్ల జిల్లాలో..**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతుల ధర్నా తో కొనుగోళ్లు ప్రారంభించారు. జిల్లాలో 248 కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా.. ఇప్పటి వరకు 238 సెంటర్లు ఓపెన్ చేశారు. ఆదివారం రోజే కొనుగోళ్లు షురూ చేశారు. రైస్ మిల్లర్లు వడ్లు దించుకోవడానికి ఒప్పుకోక పోవడంతో ఇన్ని రోజులు కోనుగోళ్లు ప్రారంభించలేదు. జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో వడ్లను కొనుగోలు చేయడం లేదని రైతులు ధర్నాకు దిగడంతో రైతులతో కలెక్టర్ మాట్లాడి, జిల్లావ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

**-మహబూబ్నగర్ జిల్లాలో**

మహబూబ్ నగర్లో 189, నారాయణపేట జిల్లాలో 102 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆఫీసర్లు నిర్ణయించారు. 3 వారాలు కావస్తున్నా ఇంత వరకు పూర్తిస్థాయిలో సెంటర్లను తెరువలేదు. తెరిచిన చోట రైతులు వడ్లు తీసుకురావడం లేదు. రెండు జిల్లాల పరిధిలోని రైతులు ప్రైవేట్ వ్యాపారులు, కర్నాటక వ్యాపారులకు వడ్లను అమ్మేస్తున్నారు.

**-కొనుగోళ్ల కోసం ఎదురుచూపులు**

-నెల రోజుల కింద వరి కోసి వడ్లను కూరెళ్ల ఐకేపీ సెంటర్ కు తీసుకొచ్చిన. ధాన్యాన్ని ఆరబెట్టినా ఇప్పటికీ వడ్లు కొంటలేరు. ఎందుకు కొంటలేరని అడిగితే అనేక కారణాలు చెబుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో కేంద్రంలోనే వడ్ల కుప్పల వద్ద కాపలా ఉంటున్నాం. అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి.

# స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

పజా స్వేచ్ఛ

స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు. అందరి ఏకాభిప్రాయం మేరకు తక్షణం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కులగణన సంబంధిత అంశాలపై సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల నేపథ్యం, న్యాయస్థానాలు లేవనెత్తిన పలు అంశాలపై ముఖ్యమంత్రి గారు తన నివాసంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, దామోదర రాజనర్సింహ గారు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని స్పష్టం చేశారు. అందరి అభిప్రాయాల మేరకు వెంటనే బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం గారు అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన రేపటిలోగా ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కీలకమైన అంశాల్లో ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు ఉండవని, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులకు చెప్పారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.



మేడిపల్లి పజా స్వేచ్ఛ

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామాలలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి నాయకత్వంలో బోడ మల్లయ్య, బోడ గంగమణి, పొట్టవతిని పల్లవి, నారెల్లి సుప్రియ ,సీఎం సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను అందించడం జరిగింది ముఖ్యమంత్రి సహయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అలాగే స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు మాదం వినోద్ యాదవ్, కార్యదర్శి పుప్పాల శ్రీధర్ భూమారెడ్డీ మాజిద్ తిరుపతి రెడ్డి ప్రణయ్ రెడ్డి సాంబేటి రాజు చిట్యాల శ్రీను భూమన్న అంజిరెడ్డి సిద్ధయ్య సూర్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.



జగిత్యాల ప్రతినిధి (రాయికల్ ), పజా స్వేచ్ఛ

రాయికల్ మండలంలోని మహితాపూర్ మరియు రామోజీపేట్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ ఎమ్మార్వో ఖయ్యూం మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయంలో అంగన్వాడి టీచర్లు,

## హెల్పర్ల తో మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క భేటీ

పజా స్వేచ్ఛ

అంగన్వాడి సిబ్బందికి ఇచ్చే చీరల ఎంపిక కోసం అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల అభిప్రాయాలను తెలుసుకుంటున్న మంత్రి సీతక్క గతంతో పోలిస్తే నాణ్యమైన చీరలు ఇవ్వాలని మంత్రికి విజ్ఞప్తి చేసిన అంగన్వాడి టీచర్లు పలు రకాల డిజైన్ చీరలను చూయించి నచ్చిన చీరను ఎంపిక చేసుకోవాలని అంగన్వాడి టీచర్లను కోరిన సీతక్క డిజైన్, రంగుల్లో మార్పులు చేయాలని సూచించిన అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు వారి సూచనలకు అనుగుణంగా మార్పులు చేసి త్వరలో చీరలు పంపిణీ చేస్తామని చెప్పిన సీతక్క మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అమ్మలాగా చిన్నారుల భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న అంగన్వాడి టీచర్లకు ధన్యవాదాలు మీ అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే చీరలు ఇవ్వాలని నిర్ణయించాం మంచి నాణ్యమైన చీరలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశించారు ఆర్థిక సమస్యలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి అయినప్పటికీ అంగన్వాడి సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తాం రిటర్మెంట్ బెనిఫిట్స్ సాంకేతిక సమస్యలు ఆలస్యం



అవుతుంది ఈరోజు ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కతో చర్చించాం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది రోజుల్లో జీవో వస్తుంది అంగన్వాడి సమస్యలను ప్రయారిటీ గా పరిష్కరిస్తున్నాం అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు భవనాలు నిర్మిస్తాం అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందిస్తాం మహిళలు స్వేచ్ఛగా పనులకు వెళ్లిందుకే క్రష్ లు సహాయపడతాయి క్రష్ లతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి క్రష్ లతో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అంగన్వాడి సిబ్బందికి ఇబ్బందులు లేవు అంగన్వాడీలకు అనుబంధంగా క్రష్ లను కొనసాగిస్తాం అంగన్వాడి సిబ్బంది అంతా చిత్తశుద్ధితో పనిచేయండి మంత్రి హామీతో క్రష్ లను స్వాగతిస్తున్నామని చెప్పిన అంగన్వాడీ టీచర్లు

## బిజినెస్

### ఒక్కరోజే రూ.1300 తగ్గిన బంగారం.. అదే బాటలో వెండి ధర.. కారణమిదే..!



గతవారం ధగధగ మెరిసిన బంగారం, వెండి ధరలు సోమవారం భారీగా తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1300 తగ్గి రూ.81,000లకు పడిపోయింది. స్టాకిస్టులు, రిటైల్ వ్యాపారుల నుంచి భారీ అమ్మకాలు జరగడం వల్లే బంగారం ధరలు తగ్గాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.82,400 పలికితే, శుక్రవారం బెంగళూరులో రూ.83,050లతో జీవిత కాల గరిష్ట రికార్డు నెలకొల్పింది. అలాగే కిలో వెండి ధర రూ.4,600 క్షీణించి 94,900 వద్ద స్థిర పడింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం కాంట్రాక్ట్ తులం ధర రూ.329 పడిపోయి 78,538లకు చేరుకున్నది. కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.412 పతనమై రూ.95,071 వద్ద స్థిర పడింది. మరో రెండు రోజుల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడడంతోపాటు మరో దఫా వడ్డీరేట్ల తగ్గింపు విషయమై యూఎస్ ఫెడ్ రిజర్వు నిర్ణయం వెల్లడించనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్ల సెంటిమెంట్స్‌లో మిశ్రమ ధోరణి నెలకొంది. ఎంసీఎక్స్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.78,000-79,000 మధ్య స్థిర పడుతుందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఒడిదొడుకులకు గురి అవుతున్నాయి. కామెక్స్ గోల్డ్‌లో ఔన్స్ బంగారానికి 2730 డాలర్లతో ముగిసింది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 3.6 డాలర్లు పుంజుకుని 2752.80 డాలర్ల వద్ద స్థిర పడింది. మరోవైపు కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్ మార్కెట్లో ఔన్స్ వెండి ధర 32.94 డాలర్లకు చేరుకున్నది.

## 98.04 శాతం రూ.2000 నోట్లు తిరిగి వచ్చేశాయ్.. ఆర్బీఐ..!



ఇంకా ప్రజల వద్ద రూ.6,970 కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని ఆర్బీఐ తెలిపింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. నాటి నుంచి ఇప్పటి వరకూ 98.04 శాతం రూ.2000 నోట్లు బ్యాంకింగ్ సిస్టమ్ లోకి తిరిగి వచ్చాయని సోమవారం వెల్లడించింది. 2023 మే 19 న మొత్తం దేశంలో రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయి. గత నెల 31 నాటికి దేశంలో చలామణిలో ఉన్న రూ.2000 నోట్ల విలువ రూ.6,970 కోట్లు. 2023 మే 19న చలామణిలో ఉన్న నోట్లతో పోలిస్తే గత నెల 31 నాటికి 98.04 శాతం రూ.2000 నోట్లు బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చేశాయి. 2023 అక్టోబర్ ఏడో తేదీ వరకూ అన్ని బ్యాంకుల శాఖల వద్ద రూ.2000 నోట్ల డిపాజిట్లకు అనుమతించారు. 2023 అక్టోబర్ తొమ్మిదో తేదీ నుంచి దేశంలోని 19 ఆర్బీఐ కార్యాలయాల వద్ద రూ.2000 నోట్ల మార్పిడికి అనుమతి ఇచ్చింది కేంద్రీయ బ్యాంకు. అంతేకాదు వ్యక్తులు, సంస్థల ఖాతాల్లోనూ, పోస్టాఫీసు ద్వారా ఆర్బీఐకి రూ.2000 నోటును పంపేందుకు వెసులుబాటు కల్పించింది. దేశవ్యాప్తంగా అహ్మదాబాద్, బెంగళూరు, బెలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, హైదరాబాద్, జైపూర్, కాన్పూర్, కోల్ కతా, లక్నో, ముంబై, నాగ్ పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. 2016 నవంబర్ ఎనిమిదో తేదీన అప్పటి రూ.1000, రూ.500 నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. వాటి స్థానంలో రూ.500 నోట్లతోపాటు కొత్తగా రూ.2000 నోట్లను ఆర్బీఐ విడుదల చేసింది

## 2025లో రిలయన్స్ జియో ఐపీఓ.. 112 బిలియన్ డాలర్ల నిధుల సేకరణే లక్ష్యం..?!



ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ టెలికం సంస్థ జియో.. ఐపీఓ ద్వారా 100 బిలియన్ల డాలర్ల పై చిలుకు నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. 2025లో ఐపీఓకు వెళ్లాలని రిలయన్స్ జియో వెళ్లనున్నదని, అటుపై వచ్చే ఏడాది చివర్లో రిలయన్స్ రిటైల్ సైతం ఐపీఓ ద్వారా నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నదని ఈ అంశంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు చెప్పారు. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ 2019లోనే తన రిలయన్స్ జియో, రిలయన్స్ రిటైల్ వచ్చే ఐదేండ్ల లోపు ఐపీఓకు వెళతాయని ప్రకటించారు కానీ ఐపీఓ టైమ్‌లైన్లు వెల్లడించలేదు. 479 మిలియన్ల సబ్ స్క్రైబర్లతో దేశంలోనే అతిపెద్ద టెలికం ప్రొవైడర్‌గా రిలయన్స్ జియో నిలిచింది. వచ్చే ఏడాది జియో ఐపీఓకు వెళ్లేందుకు అంతర్గతంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. ఇక రిలయన్స్ రిటైల్ బిజినెస్‌లో అంతర్గతంగా ఉన్న సవాళ్లను పరిష్కరించాల్సి ఉందని, అటుపైనే ఐపీఓకు వెళుతుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. దీనిపై స్పందించేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధికార ప్రతినిధి ముందుకు రాలేదు. ఇప్పటికే స్టార్‌లింక్ ఇంటర్నెట్ సర్వీసు అందించేందుకు వస్తున్న ఎలన్ మస్క్‌తో రిలయన్స్ జియో పోటీ పడనున్నది. నివిదియా భాగస్వామ్యంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్న రిలయన్స్ జియోకు గూగుల్, మెటా మద్దతుగా ఉన్నాయి. అంతర్గతంగా జియో ఐపీఓకు వెళ్లాలని రిలయన్స్ నిర్ణయానికి వచ్చినా, ఐపీఓ విలువ ఎంత అన్న విషయమై ఇంకా నిర్ణయానికి రాలేదు. అందుకు బ్యాంకర్లను నియమించుకోలేదు. అయితే, గత జూలైలో జెఫరీస్ అనే కన్సల్టెంట్ సంస్థ మాత్రం రిలయన్స్ జియో ఐపీఓ విలువ 112 బిలియన్ డాలర్లు ఉండొచ్చునని అంచనా వేసింది.

## ఐపీఎల్ మెగా వేలం-2025 కోసం ఉత్కంఠ

**-రియాద్ వేదికగా వేలం కొనసాగే ఛాన్స్**




**ముంబై,**

ఐపీఎల్ మెగా వేలం-2025 కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. వేలంలో ఏ క్రికెటర్ ఎంత ధర పలకబోతున్నాడు? ఏయే జట్లు ఎవరెవరిని దక్కించుకోనున్నాయి?. కొత్తగా రికార్డులు ఏమైనా బద్దలవుతాయా? అనే ఆసక్తికర చర్చలు అభిమానుల్లో మొదలయ్యాయి. దీనికి తోడు ఇటీవల ఫ్రాంచైజీలన్నీ రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాను ప్రకటించడంతో వేలంలో అందుబాటులో ఉండబోయే ఆటగాళ్లు ఎవరనే స్పష్టత వచ్చింది. దీంతో వేలంపై ఆసక్తి మరింత పెరిగింది.

ఈ ఏడాది ఐపీఎల్ మెగా వేలం సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. నవంబర్ 24, 25 తేదీలలో వేలం ఉండొచ్చని అంటున్నారు. ఈసారి వేలంలో స్టార్ బ్యాటర్లు రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ హాట్ కేకుల్లా అమ్ముడుపోతారనే అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు ఫాఫ్ డు ప్లెసిస్, డేవిడ్ మిల్లర్, అర్ష్‌దీప్ సింగ్, సామ్ కర్రాన్, సికందర్ రజా, కగిసో రబడ, జాస్ బట్లర్, హ్యారీ బ్రూక్, మహ్మద్ సిరాజ్ వంటి ఆటగాళ్లపై కూడా జట్లు కన్నేసి ఉంచే అవకాశం ఉంది. ముఖ్యంగా రిషబ్ పంత్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. రికార్డు ధర పలకవచ్చనే విశ్లేషణలు ఊపందుకున్నాయి. కాగా ఫ్రాంచైజీలు అన్నీ అక్టోబర్ 31న తమ రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా జట్లు రిటెయిన్ చేసుకున్న ఆటగాళ్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ బ్యాట్స్‌మెన్ హెన్రిచ్ క్లాసెన్‌కు యాజమాన్యం ఏకంగా రూ.23 కోట్లు కట్టబెట్టి రిటెయిన్ చేసుకుంది. ఇక విరాట్ కోహ్లీని రూ.21 కోట్లతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలుపుదల చేసుకుంది. మొత్తం పది జట్లు కలిపి 46 మంది ఆటగాళ్లను రిటెయిన్ చేసుకున్నాయి. అందులో 36 మంది ఇండియన్ క్రికెటర్లు, కాగా 10 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఆటగాళ్ల కోసం జట్లు అన్నీ ఉమ్మడిగా రూ.558.5 కోట్లు వెచ్చించినట్టు అయింది. ఇకపోతే నవంబర్ 22 నుంచి భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్టు మధ్యలోనే ఐపీఎల్ వేలం నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈసారి ఐపీఎల్ మెగా వేలంపై ఆసక్తి పెరిగిపోవడానికి కారణం భారత స్టార్లు ఉండటమే. దూకుడు మీదున్న రిషభ్‌ను ఎవరు సొంతం చేసుకుంటారనే దానిపైనే అభిమానుల దృష్టి ఉంది. వేలంలో భారీ మొత్తం అతడే సొంతం చేసుకుంటాడనే అంచనాలు ఉన్నాయి. కనీసం రూ. 25 కోట్లు దక్కించుకుంటాడని భావిస్తున్నారు. పాక్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ ఓ అడుగు ముందుకేసి రూ. 50 కోట్లు అతడికే ఇవ్వాలని చెప్పడం గమనార్హం. కేఎల్ రాహుల్ కూడా రూ. 20 నుంచి రూ. 25 కోట్లు సొంతం చేసుకుంటాడని భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.

## వార్మప్ మ్యాచ్‌లతో జూనియర్లకు మేలు

**-బిసిసిఐకి సూచించిన గవాస్కర్**



**ముంబై,**

బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ కోసం టీమిండియా మరికొన్ని రోజుల్లో ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. అయితే, టీమ్ఇండియా వార్మప్ మ్యాచ్‌ను తొలుత బీసీసీఐ రద్దు చేసింది. సోషల్ మీడియా వేదికగా బీసీసీఐ నిర్ణయంపై కామెంట్లు వచ్చాయి. అక్కడి పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి అవకాశం కోల్పోయే ప్రమాదం ఉన్నట్లు అభిమానులు చెబుతున్నారు. ఇదే అభిప్రాయాన్ని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కూడా వెల్లడించాడు. దీనిపై బీసీసీఐ పునరాలోచన చేయాలని సూచించాడు. సీనియర్లకు అవసరం లేకపోయినా.. కొత్త కుర్రాళ్లకు అక్కడి పరిస్థితులపై అవగాహన వచ్చేందుకు ఈ వార్మప్ మ్యాచ్‌లు ఉపయోగపడతాయని తెలిపాడు. ఆసీస్ పర్యటనలో వార్మప్ మ్యాచ్ ఉండాలని బలంగా కోరుకుంటా. టెస్టుల మధ్య వ్యవధి ఉన్నప్పుడు.. ఇలాంటివి చాలా ఉపయోగపడతాయి. సీనియర్లకు అవసరం లేకపోవచ్చేమో కానీ.. కుర్రాళ్లకు ఉండాల్సిందే. యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ వంటి యువ బ్యాటర్లకు అవసరం. అక్కడి రాష్ట్రస్థాయి జట్టుతోనైనా వార్మప్ ఆడే అవకాశాన్ని కల్పిస్తే బాగుంటుందని గావస్కర్ వెల్లడించాడు. తొలి టెస్టు లేదా రెండు మ్యాచ్‌లకు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండకపోవచ్చు. ఇప్పటికే అభిమన్యు

## స్పోర్ట్స్

### ఆస్ట్రేలియా బౌలర్లను ఆడుకోలేరు

**-మాజీక్రికెటర్ డేవిడ్ వార్నర్ హెచ్చరిక**



**సిడ్నీ,**

స్వదేశంలో టీమిండియా మూడు టెస్టుల సిరీస్‌ను కోల్పోయి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ సందర్భంగా ఆసీస్‌తో ఐదు టెస్టులు ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకొనేందుకు ఇరు జట్లకూ ఈ సిరీస్ అత్యంత కీలకం. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో ఆసీస్, భారత్ ఉన్నాయి. గత రెండుసార్లు ఆస్ట్రేలియాను టీమ్ఇండియా ఓడించిన సంగతి తెలిసిందే. హ్యాట్రిక్ కొట్టేందుకు వస్తోన్న భారత్‌కు అడ్డుకట్ట వేస్తామని ఇప్పటికే ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ వ్యాఖ్యానించాడు. తాజాగా ఆసీస్ మాజీ ఆటగాడు డేవిడ్ వార్నర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పెద్దగా ఫామ్‌లో లేని భారత బ్యాటర్లను ఆస్ట్రేలియా బౌలింగ్ తీవ్రంగా ఇబ్బందిపెట్టడం ఖాయమని పేర్కొన్నాడు. ఒకవేళ తాను కూడా టీమ్ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండి ఉంటే తప్పకుండా కంగారుపడేవాడినని వ్యాఖ్యానించాడు. తొలి టెస్టులో భారత్‌ను 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్‌ను వార్నర్ ప్రశంసించాడు. అద్భుతమైన బౌలింగ్‌తోపాటు కీలక క్యాచ్‌లను అందుకొన్నారని కొనియాడాడు. ఒకవేళ నేను కూడా భారత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండుంటే.. ఆసీస్ బౌలింగ్ దళాన్ని చూసి కంగారుపడేవాడినే. భారత్‌పై ఆధిపత్యం ప్రదర్శించాలంటే మా టాప్ ఆర్డర్ భారీగా పరుగులు చేయాల్సిందే. షమీ వేగంగా కోలుకొని ఆసీస్ వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. అతడిని ఎదుర్కోవడం చాలా కష్టం. ఇక బుమ్రా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అతడితోపాటు సిరాజ్ ఆసీస్ పిచ్‌లపై చెలరేగుతాడు. వారిద్దరిని తట్టుకొని ఆసీస్ బ్యాటర్లు నిలదొక్కుకుంటే పరుగుల వరద పారించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆసీస్ గడ్డపైనే వారు విజేతలుగా నిలిచి ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. ఇక్కడ ఆ జట్టు చాలా బాగా క్రికెట్ ఆడిన సందర్భాలూ ఉన్నాయని వార్నర్ వెల్లడించాడు.

## ఆపార్టీలకు వెళితేనే బాలీవుడ్‌లో ఛాన్సులు వస్తాయ్



సినిమాల్లోకి వచ్చి దాదాపు 20 యేండ్లు కావొస్తుండగా బాలీవుడ్ ఎంట్రీ ఎందుకు ఆలస్యమైందని ఎదురైన ఓ ప్రశ్నకు రెజీనా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ డియాలోబాగా వైరల్ అవుతున్నాయి. 2019లో ఏక్ లడ్కీ కో దేఖాతో ఐసా లగా' మూవీతో హిందీ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది రెజీనా. ఆ సమయంలో తనకు ఎదురైన ఘటనల గురించి ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. నార్త్ సినిమా పరిశ్రమకు, సౌత్ ఇండస్ట్రీకి మధ్య తేడాలను చెప్పుకొచ్చింది. సౌత్ నుంచి నార్త్‌కు వెళ్లి లాంగ్వేజ్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కారణంగా చాలామందికి సినిమా అవకాశాలు కోల్పోయారు. కానీ, బాలీవుడ్ నుంచి ఇక్కడకు వచ్చిన వాళ్లు ఎప్పుడూ ఆ ఇబ్బంది పడరు, ఇబ్బంది పెట్టరని పేర్కొంది. హిందీ సినిమాల్లో నటించాలని మనం నిర్ణయించుకున్నప్పుడు ముంబయిలోనే ఉండాలని, మీటింగ్స్ హాజరు కావాలని చెప్పారని.. ఈ విషయం తనకు నచ్చకపోయినా బాలీవుడ్‌లో అదే ముఖ్యమని అర్థమైందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆ మీటింగ్స్ ఏంటి, అవెలాంటి మీటింగ్స్, ఎవరెవరు వస్తారు, ఇంతకు ముందు ఎంతమంది వీటిల్లో పాల్గొన్నారనే చర్చ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో నడుస్తున్నది. ప్రస్తుతం రెజీనా వ్యాఖ్యలు నెట్టింట బాగా వైరల్‌గా మారాయి. ఇదిలాఉండగా ప్రస్తుతం రెజీనా హిందీ, తెలుగులో రూపొందుతున్న జాట్ సినిమాతో పాటు తమిళంలో అజిత్ విదాముయార్చి'తో పాటు 'ఫ్లాష్‌బ్యాక్' అనే సినిమాల్లో నటిస్తుండగా 'సెక్షన్ 108' అనే ఓ హిందీ చిత్రం కూడా చేస్తోంది.




## నిఖిల్ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' ట్రైలర్ రిలీజ్

టాలీవుడ్ యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సప్త సాగరాలు దాటి సినిమాతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాకు స్వామిరారా దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తుండగా.. ఛత్రపతి, డార్లింగ్ లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ టాప్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రోడక్షన్స్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ మూవీని నవంబర్ 08న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.ట్రైలర్ చూస్తుంటే.. ఈ సినిమాలో నిఖిల్ ఫార్ముల వన్ రేసర్‌గా కనిపించబోతున్నాడు. హైదారాబాద్‌లోని ఒక బస్తీలో ఉండే నిఖిల్ లండన్ వెళ్లి ఒక తెల్ల పిల్లను ప్రేమలో పడేసి లైఫ్‌లో సెటిల్ అయిపోదాం అనుకుంటాడు. అయితే దీనికోసమే లండన్ వెళ్లిన నిఖిల్‌కు అక్కడ ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ మూవీ స్టోరీ అని తెలుస్తుంది. ఓ లవ్ స్టోరీతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఉండబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది..

## తగ్గేదెలే.. అదిరిన పుష్ప 2 ప్రమోషనల్ ప్లాన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ప్రమోషనల్ ప్లాన్ గట్టిగానే చేశారన్న వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం ఫస్ట్ ఈవెంట్‌ను బీహార్‌లోని పాట్నాలో నవంబర్ చివరలో ప్లాన్ చేశారట. ఆ తర్వాత హుబ్లీ, కోచి, చెన్నైలలో పలు మేజర్ ఈవెంట్స్‌ను ప్లాన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను ముంబైలో ఇదివరకెన్నడూ కనివినీ ఎరుగని రీతిలో భారీ జన సందోహం మధ్య నిర్వహించేందుకు రెడీ అవుతున్నారని ఫిలిం నగర్ సర్కిల్ సమాచారం. ప్రమోషన్స్ చివరి ఘట్టంలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తోపాటు పలు ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్ చేసినట్టు టాక్. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.







## కర్రతో ఝాన్సీ పోరు.. అశోక్ గల్లా దేవకి నందన వాసుదేవ లుక్ వైరల్

టాలీవుడ్ యాక్టర్ అశోక్ గల్లా నటిస్తోన్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ. ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో సీనియర్ నటి ఝాన్సీ దేవకి పాత్రలో నటిస్తోంది. తాజాగా మేకర్స్ ఝాన్సీ లుక్ విడుదల చేస్తూ.. కౌంట్‌డౌన్ పోస్టర్ షేర్ చేశారు. ఝాన్సీ చేతిలో కర్ర పట్టుకొని పోరుకు బయలుదేరినట్టు కనిపిస్తున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఝాన్సీ తన కొడుకు కోసం ఫైట్ చేసే తల్లిగా కనిపించబోతున్నట్టు పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. ఝాన్సీ రోల్ సినిమాకే హైలెట్‌గా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తున్నాడు డైరెక్టర్. ఈ మూవీని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) నిర్మిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు సమకూరుస్తున్నాడు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రం నవంబర్ 14న విడుదల కానుంది.




## మహా శివరాత్రికి వస్తున్న నితిన్ 'తమ్ముడు'

హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు టాలీవుడ్ హీరో నితిఎ . ఇప్పటికే భీష్మ లాంటి హిట్టు అందించిన దర్శకుడు వెంకీ కుడుములతో రాబిన్ హూడ్ సినిమా చేస్తున్న నితిన్ వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి 'తమ్ముడు' సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు–శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ సగానికి పైగా కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మహా శివరాత్రి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో ఊరి ప్రజలంతా తరుముతూ ఉంటే నితిన్ ఒక పాపని భుజాన ఎత్తుకుని పరిగెత్తడం చూడవచ్చు. ఈ సినిమాలో కాంతార ఫేం సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం ఇక ఈ సినిమాతోనే తెలుగు సీనియర్ నటి లయరి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. లయ చివరిగా టాటా బిర్లా మధ్యలో లైలా అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. ఇక చాలా రోజుల తర్వాత నితిన్ సినిమాతో మళ్లీ తెలుగులో అడుగుపెట్టబోతుంది. ఈ చిత్రంలో నితిన్‌కు అక్కగా లయ నటించనున్నట్లు సమాచారం. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నాడు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492